నేటి కందం-నేటికి అందం

అక్షోభములగు సంస్థలు
లక్షల కోటులను దెచ్చి రాష్ట్రము లోనన్
నిక్షిప్తములుగ నుంచగ
దక్షత గల చంద్రబాబు దారిని జూపెన్ !!

(దిగ్గజ సంస్థలు లక్షల కోట్లను ఆంధ్ర ప్రదేశ్ లో పెట్టుబడులుగా పెట్టడానికి, సామాజిక బాధ్యత నిర్వహించడానికి చంద్రబాబు దక్షత కారణంగా అంగీకరించాయి.)

-రాధశ్రీ
సెల్:9494481210



నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

చురక

న్యాయబద్ధ ప్రపంచం
నిర్మాణం లక్ష్యం
నెరవేరక ఉద్యమాల
నెగడు దగడే సాక్ష్యం.
భారత్ సమ్మిట్లో ఇదే
బల్ల గుద్ది చెప్పిండ్రు
ప్రజాస్వామ్య ప్రభుత్వాల
పని డొల్లను విప్పిండ్రు.

-వేల్పుల నారాయణ
9440433475



హైదరాబాద్ ఆదివారం 15-11-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 .Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి:33 సంచిక:91 పేజీలు:6 వెల: రూ.1/-

రాష్ట్రీయ భవన్‌లో విద్యార్థులతో మమేకమైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



ఢిల్లీ, నవంబర్ 14: దేశవ్యాప్తంగా ఘనంగా బాలల దినోత్సవం (నవంబర్ 14) జరుపుకుంటున్నవేళ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రీయ భవన్ కల్చరల్ సెంటర్‌లో వివిధ పాఠశాలలు, సంస్థలకు చెందిన విద్యార్థులతో మమేకమయ్యారు. పిల్లలను ఆప్యాయంగా పలకరించిన ఆమె.. విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అంకితభావం, నిబద్ధత, కృషితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ దేశంలోని యువతకు శుభాకాంక్షలు తెలిపారు. మన పిల్లలే భవిష్యత్ 'వికసిత్ భారత్' నిర్మాతలని ఆయన అభివర్ణించారు. పిల్లల్లో జిజ్ఞాసను పెంపొందించడం, నాణ్యమైన విద్యను అందించడం, వారు పెద్ద కలలు కనేలా ప్రతి ఒక్క అవకాశాన్ని కల్పించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

బాలల దినోత్సవ ప్రాముఖ్యత, జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం

భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా నవంబర్ 14న దేశవ్యాప్తంగా 'బాలల దినోత్సవం' జరుపుకుంటారు. పిల్లలంటే నెహ్రూకు ఉండే అమితమైన ప్రేమ కారణంగా ఆయనను అందరూ ప్రేమగా 'చాచా నెహ్రూ' అని పిలిచేవారు. నవంబర్ 14, 1889న ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జన్మించిన ఆయన, స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించి ఆగస్టు 15, 1947న దేశ మొదటి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. మే 27, 1964లో ఆయన తుదిశ్వాస విడిచారు. ఐక్యరాజ్యసమితి 1954లో నవంబర్ 20వ తేదీని 'యూనివర్సల్ చిల్డ్రన్స్ డే'గా ప్రకటించింది. 1956 వరకు భారతదేశంలోనూ ఆ తేదీనే బాలల దినోత్సవంగా జరుపుకునేవారు. అయితే, ప్రధాని నెహ్రూ మరణం తర్వాత (1964లో) ఆయన జన్మదినమైన నవంబర్ 14నే జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకోవాలని పార్లమెంటులో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ రోజున దేశవ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థుల కోసం వివిధ పోటీలు, ఆటల కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు.

ఐక్యరాజ్యసమితి 1954లో నవంబర్ 20వ తేదీని 'యూనివర్సల్ చిల్డ్రన్స్ డే'గా ప్రకటించింది. 1956 వరకు భారతదేశంలోనూ ఆ తేదీనే బాలల దినోత్సవంగా జరుపుకునేవారు. అయితే, ప్రధాని నెహ్రూ మరణం తర్వాత (1964లో) ఆయన జన్మదినమైన నవంబర్ 14నే జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకోవాలని పార్లమెంటులో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ రోజున దేశవ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థుల కోసం వివిధ పోటీలు, ఆటల కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు.

ఏపీ, ఒడిశాకు భారీ వర్ష సూచన!

అమరావతి, నవంబర్ 14: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా బలపడుతోంది. వాయవ్య దిశగా కదులుతున్న ఈ వాతావరణ వ్యవస్థ రానున్న 48 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీర ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ముఖ్యంగా నవంబర్ 18, 19 తేదీల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉండొచ్చని తెలిపింది. దీంతో తీర ప్రాంతాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్రానికి ఆనుకుని ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో అల్పపీడనం ఏర్పడింది. ఇది వాయవ్య దిశగా పయనిస్తూ నవంబర్ 15వ తేదీ ఉదయానికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అనంతరం మరింత తీవ్రరూపం దాల్చి నవంబర్ 16వ తేదీ సాయంత్రానికి మధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారవచ్చని పేర్కొన్నారు. ఈ వాతావరణ వ్యవస్థ ప్రభావంతో అండమాన్ నికోబార్ దీవుల్లోనూ నవంబర్ 16 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు.

తుపాను ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా మారడంతో పాటు అలల ఉద్ధృతి పెరిగే ప్రమాదం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఇప్పటికే సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు నవంబర్ 15వ తేదీలోగా సురక్షితంగా తీరానికి చేరుకోవాలని సూచించింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని స్పష్టం చేసింది.

నవంబర్ 17 వరకు అండమాన్ సముద్రంలో, నవంబర్ 15 నుంచి 18 వరకు ఆగ్నేయ బంగాళాఖాతంలో, నవంబర్ 16 నుంచి 19 వరకు మధ్య బంగాళాఖాతంలో చేపల వేటకు వెళ్లడం ప్రమాదకరమని అధికారులు హెచ్చరించారు.

ఇటీవల 'అర్నాబ్', 'మురసు' తుపానుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, ఒడిశా సహా పలు రాష్ట్రాల్లో తీవ్ర నష్టం వాటిల్లిన నేపథ్యంలో తాజా వాతావరణ హెచ్చరికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ నేపథ్యంలో తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికార యంత్రాంగం సూచనలు పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. తుపాను దిశ, తీవ్రత, వర్షాల ప్రభావంపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

సినీ పరిశ్రమలో విషాదం.. ప్రముఖ నటుడు గిరిబాబు కన్నుమూత



హైదరాబాద్, నవంబరు 14: తెలుగు చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ నటుడు, దర్శకుడు, నిర్మాత గిరిబాబు (80) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో తెలుగు సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గిరిబాబు మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు, నటీనటులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ సంతాపం తెలియజేస్తున్నారు. తెలుగు సినిమాకు తనదైన నటనతో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఓ విలక్షణ నటుడిని కోల్పోవడం సినీ రంగానికి తీరని లోటని పేర్కొంటున్నారు. అభిమానులు, సినీ ప్రేక్షకులు సైతం ఆయన మృతికి సోషల్ మీడియా వేదికగా నివాళులర్పిస్తున్నారు.

గిగ్ వర్కర్స్ ర్యాలీలో పింక్ ర్యాపిడో డ్రైవర్ లలిత స్కూటీపై రాహుల్ గాంధీ



హైదరాబాద్, నవంబర్ 14: గిగ్ వర్కర్ల సంక్షేమం, సామాజిక భద్రత, హక్కుల కోసం తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన నూతన చట్టాలపై అవగాహన కల్పించేందుకు హైదరాబాద్‌లో నిర్వహించిన బైక్ ర్యాలీలో లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. పింక్ డ్రైవర్ లలిత అనే మహిళ స్కూటీ నడుపు తుండగా.. రాహుల్ వెనుక కూర్చొని ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లలిత.. తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.'రాహుల్ గాంధీ లాంటి లీడర్‌ను నా బైక్ మీద తీసుకెళ్లే అదృష్టం రావడం చాలా సంతోషంగా ఉంది. కొన్ని వందల మంది గిగ్ వర్కర్స్ ర్యాలీకి వచ్చారు.రాహుల్ గాంధీని కలిస్తే చాలు అనుకున్నాను.. కానీ ఆయన్ను నా బైక్ తీసుకెళ్లడం.. పెద్ద అచీవ్‌మెంట్‌లా భావిస్తున్నాను. దాదాపు పది నిమిషాల పాటు రాహుల్ గాంధీ నా బైక్ మీద కూర్చున్నారు. కూర్చోగానే హలో.. అంటూ నన్ను పలకరించారు. మా కుటుంబ వివరాలతో పాటు గిగ్ వర్కర్‌గా నా జర్నీ గురించి అడిగి తెలుసుకున్నారు. పింక్ బైక్ రాపిడో వల్ల నాకు ఈ అవకాశం వచ్చినట్లు ఆయనకు వివరించాను.గత కొన్నేళ్లుగా నేను పింక్ బైక్ రాపిడోలో వర్క్ చేస్తున్నా. గిగ్ వర్కర్ల సంక్షేమంపై ప్రభుత్వ చిత్తశుద్ధికి రుణపడిఉంటాం. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను' అంటూ ర్యాపిడో డ్రైవర్ లలిత.. తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

మూడు రోజుల పాటు ఉత్సవాలు

నవంబర్ 20 నుంచి 22 వరకు ఆధ్యాత్మిక, సాంస్కృతిక వేడుకలు
తొలి రోజు కోటి పుష్పార్చన.. ప్రవచనాలు, భక్తి సంగీత విభావరి
రెండో రోజు ఆర్.పి. పట్నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక సంగీత కార్యక్రమం
చివరి రోజు ఒడిస్సీ, పేరిణి సహా శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు

నల్గొండ, నవంబర్ 14: కార్తీక మాస ఆధ్యాత్మిక శోభను చాటిచెప్పేలా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మూడు రోజుల పాటు కార్తీకోత్సవాలు నిర్వహించనున్నారు. జిల్లా యంత్రాంగం, దేవస్థానం సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 20 నుంచి 22వ తేదీ వరకు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తి పారవశ్యం, ఆధ్యాత్మిక ప్రవచనాలు, సంగీత మాధుర్యం, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో ఉత్సవాలను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నారు.

కార్తీక మాస పవిత్రతను, భారతీయ సనాతన ధర్మ సంప్రదాయాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు భక్తి సంస్కృతి, కళలు, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పడం ఈ ఉత్సవాల ప్రధాన లక్ష్యం. ఇందులో భాగంగా విశేష ధార్మిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భక్తి సంగీత విభావరులు, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నారు.

నవంబర్ 20న శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కోటి పుష్పార్చన మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. దేవస్థాన అర్చకులు, వేద పండితులు పాల్గొని స్వామివారి దివ్యనామాలను స్మరిస్తూ పుష్పాలతో విశేష అర్చనలు చేయనున్నారు. రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, సర్వతోముఖాభివృద్ధి, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, కరువు పరిస్థితులు తలెత్తకుండా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. వ్యవసాయ రంగం వర్ధిల్లాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు.

అదే రోజు సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు జరగనున్నాయి. పద్మశ్రీ పురస్కార గ్రహీత బ్రహ్మశ్రీ మడుగుల నాగఫణి శర్మ ఆధ్యాత్మిక ప్రవచనం చేయనుండగా, శ్రీమతి తేలు విజయ బృందం భక్తి సంగీత విభావరిని ప్రదర్శించనుంది.

నవంబర్ 21న శనివారం సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రత్యేక సంగీత విభావరిని నిర్వహించనున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్.పి. పట్నాయక్ సంగీత దర్శకత్వంలో ఈ కార్యక్రమం జరగనుంది. భక్తి భావనను సంగీత మాధుర్యంతో మేళవిస్తూ రూపొందించిన ఈ విభావరి భక్తులకు ఆధ్యాత్మిక, సంగీతానుభూతిని అందించనుంది. సంగీతం, ఆధ్యాత్మికత, కళాత్మకతల సమ్మేళనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

నవంబర్ 22న ఆదివారం ఉత్సవాల ముగింపు సందర్భంగా సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రత్యేక శాస్త్రీయ నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. భారతీయ శాస్త్రీయ నృత్య సంప్రదాయాలతో పాటు తెలంగాణ రాష్ట్ర కళా, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలను రూపొందించారు.

ఇందులో రుద్రాక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒడిస్సీ నృత్య ప్రదర్శన, పరంపర సంస్థ ఆధ్వర్యంలో అభినేత్రి బృందం తెలంగాణ ఆలయాల వైభవంపై ప్రత్యేక నృత్య రూపకం, కళాకృష్ణ బృందం పేరిణి నృత్య ప్రదర్శన ఇవ్వనున్నాయి. ఈ ప్రదర్శనల ద్వారా రాష్ట్రంలోని ప్రాచీన దేవాలయాల చరిత్ర, శిల్పకళా వైభవం, ఆధ్యాత్మిక విశిష్టత, సంప్రదాయాలు, సాంస్కృతిక వారసత్వాన్ని ఆవిష్కరించనున్నారు. తెలంగాణ సంప్రదాయాల గొప్పతనాన్ని, రాష్ట్ర ఆధ్యాత్మిక, సాంస్కృతిక అస్తిత్వంలో వాటికున్న ప్రాధాన్యాన్ని ప్రజలకు పరిచయం చేయనున్నారు.

కార్తీకోత్సవాలను ఆధ్యాత్మిక, సాంస్కృతిక వేడుకగా నిర్వహించడం ద్వారా భక్తుల్లో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడం, కార్తీక మాస పవిత్రతను చాటిచెప్పడం, భారతీయ ధర్మ సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలను భావితరాలకు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రముఖ కళాకారుల ప్రతిభను పరిచయం చేయడంతో పాటు తెలంగాణ కళా, సాంస్కృతిక వారసత్వానికి విస్తృత ప్రచారం కల్పించేందుకు ఈ ఉత్సవాలు వేదిక కానున్నాయి.

మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమాలను విజయవంతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, దేవస్థానం పరస్పర సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నాయి. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తి పారవశ్యం, ఆధ్యాత్మిక పరిమళం, సంగీత మాధుర్యం, శాస్త్రీయ నృత్య కళావైభవం కలగలిసిన ఈ కార్తీకోత్సవాల్లో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

పంచాయతీ ఎన్నికలకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు..

సమస్యాత్మక 12 జిల్లాల పోలీసు అధికారులతో ఎస్ఈసీ సమీక్ష..
నామినేషన్ల సమయంలో అభ్యర్థులకు ప్రత్యేక భద్రత

తిరుపతి, నవంబర్ 14: ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు, పెండింగ్‌లో ఉన్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) దృష్టి సారించింది. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు భద్రతా చర్యలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేతా శనివారం తిరుపతి కలెక్టరేట్‌లో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సమస్యాత్మకంగా గుర్తించిన 12 జిల్లాలకు చెందిన ఐజీలు, డీఐజీలు, ఎస్పీలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణ, నామినేషన్ల ప్రక్రియ, పోలింగ్ నిర్వహణ, సమస్యాత్మక ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు అధికారులతో ఎస్ఈసీ సమగ్రంగా చర్చించారు. గత ఎన్నికల్లో చోటుచేసుకున్న ఘర్షణలు, హింసాత్మక ఘటనలను దృష్టిలో పెట్టుకుని ఈసారి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.


సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడిన అనిల్‌చంద్ర పునేతా.. గత ఎన్నికల్లో పల్నాడు నుంచి రాయలసీమ వరకు కొన్ని ప్రాంతాల్లో గొడవలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో సమస్యాత్మకంగా గుర్తించిన 12 జిల్లాల ఎస్పీలతో ప్రత్యేకంగా మాట్లాడినట్లు వెల్లడించారు. పంచాయతీ ఎన్నికల సమయంలో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు చెప్పారు.

నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు తీసుకుంటామని ఎస్ఈసీ స్పష్టం చేశారు. అవసరమైతే నామినేషన్ వేసేందుకు వెళ్లే అభ్యర్థులకు ప్రత్యేక ఎస్కార్ట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. దాడి ముప్పు ఉందని అభ్యర్థుల సంబంధిత ఎస్పీకి తెలియజేస్తే, పరిస్థితిని పరిశీలించి ప్రత్యేక భద్రత కల్పిస్తారని వివరించారు. గత ఎన్నికల్లో జరిగిన ఘర్షణలు మళ్లీ పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో నిఘా పెంచాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టడంతోపాటు, నామినేషన్ల నుంచి పోలింగ్ వరకు ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఎస్ఈసీ స్పష్టం చేశారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారి హత్యకు రూ.10 లక్షల సుపారీ.. ఏడుగురి అరెస్ట్

హైదరాబాద్, నవంబర్ 14: నగరంలోని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారి బోయ కిషన్‌పై జరిగిన హత్యాయత్నం కేసులో నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి మొత్తం ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. బోయ కిషన్‌ను హత్య చేసేందుకు రూ.10 లక్షల సుపారీ ఇచ్చినట్లు గుర్తించారు. హత్య కోసం పాతబస్తీ నుంచి ముగ్గురు వ్యక్తులను రప్పించినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. బోయ కిషన్ కార్యాలయంలోని సీసీటీవీ ఫుటేజ్ బయటకు రావడంతో కీలక ఆధారాలపై దర్యాప్తు చేపట్టారు.

అలాగే ఈ కేసులో మరో కీలక వ్యక్తి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దర్యాప్తు పూర్తయ్యాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. ఎల్లమ్మబండ అంబేద్కర్ నగర్‌లో నివసించే బోయ కిషన్‌పై రెండు రోజుల క్రితం ముగ్గురు వ్యక్తులు హత్యాయత్నానికి ప్రయత్నించిన విషయం తెలిసిందే. అర్ధరాత్రి సమయంలో తన కార్యాలయంలో ఉన్న కిషన్‌పై బైక్‌పై వచ్చిన ముగ్గురు వ్యక్తులు కత్తి, సుత్తితో విచక్షణారహితంగా దాడి చేశారు. అడ్డుకోబోయిన మరో వ్యక్తిపైనా దాడికి పాల్పడ్డారు. అనంతరం దుండగులు పారిపోగా.. తీవ్రంగా గాయపడిన కిషన్, మరో వ్యక్తిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.



వ్యర్థాలతో తల్లడిల్లుతున్న నేల తల్లి

(15 నవంబర్ "జాతీయ రీసైక్లింగ్ దినోత్సవం" సందర్భంగా)

వ్యర్థాలను మట్టిలో వదిలేయకుండా ఉపయోగించి నూతన ప్రయోజనకర వస్తువులను తయారు చేసే ప్రక్రియను రీసైక్లింగ్ (పునర్వినియోగ ప్రక్రియ) అని పిలుస్తాం. వ్యర్థాలు రేపటి సమాజ అనారోగ్య కారణాలు. వ్యర్థాలతో నేల తల్లి తల్లడిల్లుతున్నది. గరళ వ్యర్థాల కారణంగా వన్యప్రాణులు, జలచరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. నేలపై వ్యర్థాల కుప్పలను తగ్గించడం, కాలుష్యాన్ని తగ్గించడం, నీటి వనరుల రక్షణ, శక్తి ఆదా, హరితగృహ వాయువుల ఉద్గారకాలను తగ్గించడం, ఆర్థిక వెసులుబాటు, ఉద్యోగాల కల్పన, కొత్త ఉత్పత్తుల తయారీ లాంటి ప్రయోజనాలు కలిగిన రీసైక్లింగ్ ప్రక్రియను వ్యక్తి నుంచి మొదలై పౌర వ్యవస్థలు, సంస్థలు, ప్రభుత్వాల వరకు అందరూ నిరంతరం కృషి చేయాలి. ఒక టన్ను వ్యర్థ పేపర్‌ను రీసైక్లింగ్ చేయడం ద్వారా పరోక్షంగా వేల చెట్లు, 7,000 గ్యాలెన్ల నీరుకా సమానంగా ప్రయోజనం జరుగుతుందని తేలింది.

జాతీయ రీసైక్లింగ్ దినోత్సవం:

వ్యర్థాల రీసైక్లింగ్ ప్రక్రియ ప్రాధాన్యాన్ని గుర్తించి, ఆచరణలో పెట్టడానికి ప్రతి ఏట 15 నవంబర్ రోజు "జాతీయ రీసైక్లింగ్ దినోత్సవం (నేషనల్ రీసైక్లింగ్ డే)" పాటించడం అమెరికా నుంచి ప్రారంభానికి నేడు విశ్వవ్యాప్తం అవుతున్నది.

ప్రస్తుత పౌర సమాజ ఆరోగ్య పరిరక్షణే కాకుండా భవిష్యత్తు తరాల మనుగడకు నేడే రీసైక్లింగ్ పునాదులు పడాలి. రీసైక్లింగ్ ఫలితంగా పర్యావరణం పరిరక్షణ, నేలపై వ్యర్థాల కుప్పలు తగ్గడం, ఆర్థిక అభివృద్ధి, ఉద్యోగాల కల్పన, శక్తి పొదుపు, పౌర సమాజ అభివృద్ధి, వన్యప్రాణుల రక్షణ, సహజ వనరుల సంరక్షణ, భూపాల వాయువుల కట్టడి లాంటి ప్రయోజనాలు కలిగిన రీసైక్లింగ్ ప్రక్రియ పట్ల ప్రజల్లో లోతైన అవగాహన కల్పించాలి.

వ్యర్థాల నియంత్రణ సూత్రాలుగా రెడ్యూస్ (తగ్గించడం), రీయూజ్ (తిరిగి వాడడం), రీసైక్లింగ్ (నూతన వస్తువుల తయారీ), రెఫ్యూజ్ (తిరస్కరించడం), రీకవర్ (తిరిగి పొందడం), రోట్ (జీవవిచ్ఛిన్నం చేయడం), రీపర్పస్ (మరో పనికి వాడడం) లాంటి ప్రధాన అంశాలు పేర్కొనబడ్డాయి.

ప్లాస్టిక్ కాలుష్యం రానున్న రోజుల్లో ప్రమాదకరంగా మారనుంది.

ప్లాస్టిక్ వ్యర్థాలు మట్టిలో జీవవిచ్ఛిన్నం కావడానికి వందల ఏండ్ల పట్టడం వల్ల ఈ వ్యర్థాలతో వన్యప్రాణులు, జల తరాల మనుగడ ప్రాణాంతకంగా మారింది.

రీసైక్లింగ్ అనే ప్రక్రియ మన నిత్య మంత్రం కావాలి. వ్యర్థాలను తగ్గించడం ఇంటి నుంచే మొదలు కావాలి.

నేటి వ్యర్థం రేపు మన ప్రాణాలను తీసే ప్రమాదం కూడా ఉందని తెలుసుకోవాలి. రీసైక్లింగ్ ప్రాధాన్యాలను గుర్తించిన విశ్వ పౌర సమాజం ప్రతి ఏట 18 మార్చి రోజు "ప్రపంచ రీసైక్లింగ్ దినం", 27 మార్చి రోజు "శూన్య వ్యర్థాల అంతర్జాతీయ దినం" కూడా పాటించడం జరుగుతుంది.



-మధుపాళీ
9949700037

'నక్సల్స్ రహిత భారత్' దిశగా సాగుతున్న ప్రయత్నాలపై భద్రాద్రి కొత్తగూడెంలో పీఐబీ హైదరాబాద్ ఆధ్వర్యంలో వార్తాలాప్



న్యూ ఢిల్లీ, నవంబర్ 14: జిల్లా పోలీసు విభాగం, తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ విభాగం (ఎస్ఐబీ) సహకారంతో... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం వేదికగా 'నక్సల్ రహిత భారత్' అంశంపై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, హైదరాబాద్ ఆధ్వర్యంలో 'వార్తాలాప్' కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్ ఈ కార్యక్రమంలో ప్రారం భోపన్యా నం చేశారు. ప్రభుత్వం, మీడియా మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడంలో 'వార్తా లాప్' కార్యక్రమ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. వామపక్ష తీవ్రవాదాన్ని నిర్మూలించడానికి జరుగుతున్న కృషిపై ప్రజలకు అవగాహన కల్పించడంలో, తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్ర మాలను వెలుగులోకి తీసుకురా వడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని డాక్టర్ మానస్ కృష్ణకాంత్ పేర్కొన్నారు.

ఇంటెలిజెన్స్ విభాగం ఎస్పీ శ్రీమతి సీహెచ్. సింధు శర్మ మాట్లాడుతూ... తెలంగాణలో నక్సల్స్ నిర్మూలనకు తీసుకున్న చర్యలను వివరించారు. నక్సలి జం చరిత్ర, దాని వల్ల జరిగిన హింస, అభివృద్ధిపై దాని ప్రభా వం గురించి సమగ్రంగా తెలి పారు. తెలంగాణలో వామపక్ష తీవ్రవాదాన్ని అరికట్టడానికి అనుసరిస్తున్న వ్యూహాలు, పోలీసు సిబ్బంది చేసిన త్యాగాలు, మా వోయిస్టుల లొంగుబాటు, వారికి అందిస్తున్న పునరావాస చర్యల నూ ఆమె వివరించారు. మారు మూల, వామపక్ష తీవ్రవాద ప్రభా విత ప్రాంతాల్లో సంక్షేమ కార్యక్ర మాలను బలోపేతం చేయడం, మౌలిక సదు పాయా లను మెరుగుపరచడం ద్వారా అభివృద్ధిని వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ ప్రాంతాల్లోని ప్రజలకు... ముఖ్యంగా మహిళ లు, యువత, పాఠశాల విద్యార్థు లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అత్యవసర సేవలు అందించేం దుకు చేస్తున్న కృషిని శ్రీమతి సింధు శర్మ ప్రముఖంగా ప్రస్తా వించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ శ్రీ బి. రోహిత్ రాజు మాట్లాడుతూ... వామపక్ష తీవ్ర వాదాన్ని ఎదుర్కోవడానికి పోలీసు లు చేస్తున్న కృషిని, ఈ ప్రాంతం లో అమలవుతోన్న వివిధ అభివృ ద్ధి కార్యక్రమాలనూ వివరించారు. జిల్లాలో 2014, 2026 మధ్య కాలంలో 829 మంది అరెస్టు కాగా, 918 మంది లొంగి పోయినట్లు తెలి పారు.

మారుమూల ప్రాంతాల్లో, గతంలో తీవ్రవాదం వల్ల ప్రభావి తమైన ప్రాంతాల్లో సంచార వైద్య సదుపాయాలు, వైద్య శిబిరాలు, రహదారి సౌకర్యం, సోలార్ దీపాలు, ఇతర మౌలిక సదుపా యాల కల్పన కోసం తీసుకుం టున్న చర్యలను ఆయన వెల్లడిం చారు. ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేం దుకు పాఠశాలలు, క్రీడా సదుపాయాలు, కమ్యూనిటీ హాళ్లు, ఇతర వసతుల ఏర్పాటు గురించి శ్రీ రోహిత్ రాజు వివరి ంచారు.

ఖమ్మం ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీ కోటేశ్వరరావు... ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, హైదరాబాద్ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ శ్రీమతి వర్ధంటి గాయ త్రి... జిల్లా పోలీసు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుంచి ప్రింట్, ఎలక్ట్రా నిక్, డిజిటల్ మీడియాకు చెం దిన దాదాపు 100 మంది పాత్రి కేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వామపక్ష తీవ్రవా దాన్ని అరికట్టడానికి, ఈ ప్రాంత అభివృద్ధిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని తెలుసుకోవడానికి, అధికారులతో నేరుగా సంభాషించడానికి ఈ 'వార్తాలాప్' చర్చా కార్యక్రమం పాత్రికేయులకు చక్కటి అవకా శాన్ని కల్పించింది.

దేశవ్యాప్తంగా 35.88 కోట్ల మందికి చేరిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

న్యూఢిల్లీ, నవంబర్ 14:మా దకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ 2020 ఆగస్టు 15న ప్రారంభించిన నషా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్ఎం బీఏ) కార్యక్రమం దేశవ్యాప్త ప్రజా ఉద్యమంగా రూపాంతరం చేసింది. 2026 నవంబర్ 12 నాటికి దేశవ్యాప్తంగా 35.88 కోట్ల మందికి పైగా ప్రజలకు ఈ కార్యక్రమం చేరువైంది.

ఈ ప్రచారం ద్వారా 14.35 కోట్ల మందికి పైగా యువత, 11.33 కోట్ల మంది మహిళలకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్య రహిత భారత్ నిర్మాణం కోసం చేపట్టిన సమష్టి కృషిలో భాగస్వాములయ్యేందుకు 2 లక్షల మందికి పైగా పౌరులు నషా ముక్తి మిత్రలుగా నమోదు చేసుకున్నారు. తద్వారా ఈ ఉ ద్యమంలో ప్రజా భాగస్వామ్యం మరింత బలోపేతమైంది.

మాదకద్రవ్యాల వినియో గానికి సంబంధించి అధికంగా ప్రభావితమయ్యే అవకాశమున్న జిల్లాలుగా గుర్తించిన 272 జిల్లాల్లో తొలుత ఈ అభియాన్‌ను ప్రారంభించినట్లు మంత్రిత్వ శాఖకు చెందిన ఒక ఉన్నతాధి కారి తెలిపారు. అనంతరం 2022 ఆగస్టులో ఈ కార్యక్ర మాన్ని 372 జిల్లాలకు విస్తరిం చారని, 2023 ఆగస్టు 15 నుంచి దేశంలోని అన్ని జిల్లాల్లో అమలు చేస్తున్నారని వివరి ంచారు.

గత ఆరేళ్లలో సంస్థాగత భాగస్వామ్యంతో నడిచే కార్యక్ర మం నుంచి ప్రజల నేతృత్వంలోని సామాజిక ఉద్యమంగా రూపాం తరం చెందిందని అధికారి తెలిపారు. ఈ కార్యక్రమం అమలులో రాష్ట్రాలు, జిల్లాలు, విద్యాసంస్థలు, పౌర సమాజ సంస్థలు, స్థానిక భాగస్వాములు చురుగ్గా పాల్గొంటున్నారని పేర్కొన్నారు.

ఈ ప్రచారం ద్వారా ఇప్పటి వరకు 35.88 కోట్ల మందికి పైగా ప్రజలకు చేరువయ్యామని, 2021లో సుమారు 1.4 కోట్ల మందికి మాత్రమే అవగాహన కల్పించిన స్థాయి నుంచి గణనీ యమైన విస్తరణ సాధించామని ఆ అధికారి తెలిపారు. అవగా హన కల్పించడం, ప్రజా సమీకరణ, మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలు చురుగ్గా ఉద్యమంలో భాగస్వాములు కావడాన్ని ప్రోత్సహించడం వంటి నిరంతర ప్రయత్నాల ఫలితంగానే ఈ కార్యక్రమం విస్తృతి పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

విద్యాసంస్థల్లో ఇప్పటివరకు 34.07 లక్షలకు పైగా అవగా హన కార్యక్రమాలు నిర్వహిం చినట్లు సంబంధిత అధికారి తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే హానికర పరిణామాలపై చర్చల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు.

సరైన అవగాహనతో నిర్ణయా లు తీసుకునేలా ప్రోత్సహించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం, యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణపై అవగాహనను బలోపే తం చేయడం ఈ కార్యక్రమాల లక్ష్యమని ఆయన వివరించారు.

వ్యక్తులు, కుటుంబాలు, సమాజాలపై ప్రభావం చూపే మాదకద్రవ్యాలపై ఆధారఎ డటమనేది సంక్లిష్టమైన మానసిక, సామాజిక, వైద్యపరమైన సవాలని గుర్తించాల్సిన అవసరం నుంచే ఎన్ఎంబీఏ విస్తరణకు పునాది పడిందని ఆయన తెలిపారు.

2018లో నిర్వహించిన 'భారత్‌లో మాదకద్రవ్యాల వినియోగ విస్తృతి, విధానాలపై తొలి జాతీయ సర్వే' ఈ సమస్య తీవ్రతను వెల్లడించిందని అధికారి పేర్కొన్నారు. దేశంలో 7 కోట్ల మందికి పైగా ప్రజలు మాదక ద్రవ్యాల వినియోగ సమస్యలకు ప్రభావితమయ్యారని.. వీరిలో దాదాపు 1.2 కోట్ల మంది చిన్నారులు, 58 లక్షల మంది మహిళలు ఉన్నారని ఆ సర్వేలో వెల్లడైనట్లు తెలిపారు.

మాదకద్రవ్యాలపై ఆధారపడటాన్ని ఎదుర్కోవడంలో అందుబాటులో ఉండే చికిత్స, నకాలంలో నందించడం, నిరంతర పునరావాస సేవల ప్రాధాన్యాన్ని ఈ సేవల విస్తరణ తెలియజేస్తోందని ఆయన పేర్కొన్నారు. చికిత్స, కౌన్సెలింగ్ కోసం ముందుకు వస్తున్న వారి సంఖ్య 2020-21లో 2.08 లక్షల నుంచి 2025-26లో 9.11 లక్షలకు పైగా పెరిగిందని తెలిపారు. సహాయక సేవల పరిధి, వినియోగం పెరుగుతున్నాయనడానికి ఇది నిదర్శనమని వివరించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మొత్తం 198 జిల్లా స్థాయి వ్యసన విముక్తి కేంద్రాలు ఉన్నాయని ఆయన తెలిపారు.

మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమంలో పౌరులు చురుగ్గా భాగస్వాములు కావడాన్ని ప్రోత్సహించే 'నషా ముక్తి మిత్ర' కార్యక్రమం ఎన్ఎంబీఏలో కీలక అంశమని అధికారి పేర్కొన్నారు.

2026 నవంబర్ 12 నాటికి 2 లక్షల మందికి పైగా పౌరులు నషా ముక్తి మిత్రలుగా నమోదు చేసుకున్నారని, దీని ద్వారా సమాజంలో స్వచ్ఛంద సేవకుల వ్యవస్థ ఏర్పడుతోందని ఆయన వివరించారు. ఈ స్వచ్ఛంద సేవకులు అవగాహన కార్యక్ర మాల నిర్వహణకు తోడ్పడటంతో పాటు, అవసరమైన వారు సహాయం పొందేలా ప్రోత్సహిస్తున్నారని, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి సహకరిస్తున్నారని తెలిపారు.

నిరంతర అవగాహన ప్రచారాలు, పటిష్టమైన చికిత్స, పునరావాస సేవలు, పౌరుల చురుకైన భాగస్వామ్యం ద్వారా ఆరోగ్యవంతమైన, అవగాహన కలిగిన, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణ లక్ష్యాన్ని నషా ముక్త్ భారత్ అభియాన్ ముందుకు తీసుకెళ్తూనే ఉ ంటుంది.

భూముల రీ సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

అభ్యంతరాల పరిశీలన తర్వాతే తుది రికార్డుల ఖరారు.. తహసీల్దార్ ఆడ బీర్షావ్



ఆదిలాబాద్, నవంబర్ 14: రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న భూముల సమగ్ర రీ సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల తహసీల్దార్ ఆడ బీర్షావ్ తెలిపారు. ప్రతి రైతు తమ భూముల సర్వే ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలని సూచిం చారు.

శనివారం మండలంలోని దుబ్బగూడ గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల భూముల రీ సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం సుమారు 125 సంవత్సరాల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో సమగ్ర భూ రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. ఈ ప్రక్రియకు సంబంధించి తాజా సర్వే విధివిధానాలు, కీలక అంశాలను వివరించారు.

కొత్త ఎస్ఓపీ ప్రకారం సర్వే క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులు, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎన్ఓపీ)లో అవసరమైన మార్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. భూముల విస్తీర్ణం, యాజమాన్య హక్కులు, పాత రెవెన్యూ రికార్డులను పరిశీలించిన తర్వాతే క్షేత్రస్థాయి సర్వే చేపడతారని వివరించారు.

సర్వే పూర్తయిన వెంటనే సంబంధిత పట్టాదారులకు తప్పనిసరిగా నోటీసులు జారీ చేస్తారన్నారు. నోటీసులు అందుకున్న తర్వాత రైతులు తమ భూముల విస్తీర్ణం లేదా సరిహద్దుల విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే నమోదు చేసుకోవచ్చని తెలిపారు. వాటిని నిబంధనల ప్రకారం పరిశీలించి, పరిష్కరించిన తర్వాతే తుది భూ రికార్డులను ఖరారు చేస్తారని పేర్కొన్నారు.

ప్రతి భూ కమతానికి 14 అంకెల భూదార్ నంబర్ (భూదార్ నంబర్) కేటాయించే ప్రక్రియను వేగవంతం చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. దీనివల్ల భవిష్యత్తులో భూ వివాదాలు, భూ ఆక్రమణలకు తావులేకుండా ఉంటుందని వివరించారు.

రైతులు ఈ పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలి

తమ గ్రామంలో భూ సర్వే ప్రారంభమైనప్పుడు రైతులు పట్టాదారు పాస్‌పుస్తకాలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, పాత పహాణీ నకళ్లను సిద్ధంగా ఉంచుకోవాలని తహసీల్దార్ సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే సిబ్బంది భూముల కొలతలు చేపట్టే సమయంలో పొరుగు రైతులతో కలిసి సరిహద్దుల వద్ద హాజరుకావాలని కోరారు. ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో భూ సరిహద్దులకు సంబంధించిన వివాదాలు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు.

ఈ భూ సర్వే కార్యక్రమంలో ఆర్ఐ మోహన్, సర్వేయర్ శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ మడవి కౌసల్య భీంరావు, రెవెన్యూ శాఖ ఉద్యోగులు భరత్, ప్రణీత్, నగేష్, దత్త, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి రోడ్డుపై పడిన ద్విచక్ర వాహనం.. వ్యక్తికి తీవ్ర గాయాలు

ఆదిలాబాద్, నవంబర్ 14:ద్విచక్ర వాహనం అదుపుతప్పి జాతీయ రహదారిపై ఉన్న రైలింగ్‌ను ఢీకొట్టడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం కొత్తగట్టు జాతీయ రహదారిపై చోటుచేసుకుంది.గ్రామస్తులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగట్టు గ్రామానికి చెందిన రేమిడి సంపత్ రెడ్డి వ్యక్తిగత అవసరాల నిమిత్తం ద్విచక్ర వాహనంపై హుజూరాబాద్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో కొత్తగట్టు జాతీయ రహదారిపై ఆయన ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి రహదారిపై ఉన్న రైలింగ్‌ను ఢీకొట్టింది. దీంతో సంపత్ రెడ్డి వాహనంతో సహా తారు రోడ్డుపై పడిపోయారు. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి.

వెంటనే స్పందించిన గ్రామస్తులు 108 వాహనానికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది క్షతగాత్రుడిని మెరుగైన వైద్యం కోసం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

జైనూర్‌లో లహూజీ సాల్వే విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా

విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తానని ఎమ్మెల్యే కోవ లక్ష్మి హామీ

లహూజీ సాల్వే 292వ జయంతి వేడుకల్లో నివాళులు

మహనీయుల ఆశయాలను భావితరాలకు తెలియజేయాలని పిలుపు



ఆదిలాబాద్, నవంబర్ 14:మహనీయుడు క్రాంతివీర్ లహూజీ సాల్వే సేవలు ప్రశంసనీ యమని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు.

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని గణేశ్ నగర్ (ఎస్సీ కాలనీ)లో శనివారం నిర్వహించిన క్రాంతివీర్ లహూజీ సాల్వే 292వ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా లహూజీ సాల్వే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లహూజీ సాల్వే అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన్నా భ?? సాఠే కమిటీ సభ్యుల కోరిక మేరకు జైనూర్ మండల కేంద్రంలో క్రాంతివీర్ లహూజీ సాల్వే విగ్రహ ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మహనీయులు చేసిన సేవలను భావితరాలకు తెలియజేసేలా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ఈ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మిని నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కొడప ప్రకాష్, జైనూర్ సహకార సంఘం చైర్మన్ కొడప హన్ను పటేల్, ఉప సర్పంచ్ డోంగ్రే ప్రకాష్, అన్నా భ?? సాఠే ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది దత్తరాజ్ గైక్వాడ్, మాంగ్ సమాజ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు మావాలే దత్త మాంగ్, జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లారే విజయ్‌కుమార్ మాంగ్, మాజీ ఎంపీటీసీ కుమ్ర భగవంతరావు, సర్పంచులు రాథోడ్ శ్రావణ్, ఆత్రం తులసి శంకర్, కుమ్ర యశోద కేశవరావు, మడావి కౌసల్య భీమ్రావు, జంగాం మాజీ సర్పంచ్ కుమ్ర శ్యామ్‌రావు, నాయకులు గేడం లక్ష్మణ్, ముండే సతీష్, మోహన్‌బాబు, అయ్యూబ్ పటాన్, ఆత్రం శంకర్ తదితర మాంగ్ సమాజ్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొడిమ్యాల ఎస్సై నరేశ్ కుమార్‌కు ఉత్తమ అవార్డు

కరీంనగర్, నవంబర్ 14: జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల పోలీస్ స్టేషన్ ఎస్సై ఏ. నరేశ్ కుమార్‌కు జిల్లా స్థాయిలో ఉత్తమ సబ్ ఇన్‌స్పెక్టర్ అవార్డు లభించింది. ఇటీవల సూరంపేట గ్రామంలో జరిగిన రాబరీ కేసును అత్యంత వేగంగా ఛేదించడంతో పాటు, కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఆయనకు ఈ గుర్తింపు దక్కింది. సందర్భంగా జగిత్యాల జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అశోక్ కుమార్ ఎస్సై నరేశ్ కుమార్‌ను అభినందించారు.

ఎన్‌సీఆర్ రాష్ట్రాలు కేవలం ప్రణాళికలకే పరిమితం కాకుండా, కఠినమైన, కాలపరిమితితో కూడిన, సమన్వయంతో కూడిన క్షేత్రస్థాయి అమలును నిర్ధారించాలి: శ్రీ భూపేందర్ యాదవ్



న్యూఢిల్లీ, నవంబర్ 14: కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి ఢిల్లీ, హర్యానా, ఉత్తర ప్రదేశ్ మరియు రాజస్థాన్ రాష్ట్రాలు చేపట్టిన చర్యలను అంచనా వేయడానికి ఈ రోజు ఒక సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించారు. వాయు కాలుష్య సంసిద్ధతను బలోపేతం చేయడానికి మరియు శ్రీ యాదవ్ మార్గదర్శకత్వంలో రూపొందించిన వివరణాత్మక కార్యాచరణ ప్రణాళికలలో ఇప్పటికే గుర్తించిన నియంత్రణ చర్యల సమర్థవంతమైన అమలును నిర్ధారించడానికి, మంత్రి గత ఏడాది కాలంలో ఎన్‌సీఆర్ రాష్ట్ర ప్రభుత్వాలు, పురపాలక సంస్థలతో 30కి పైగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు.

రాష్ట్ర పర్యావరణ మంత్రులు, సర్దార్ మంజిందర్ సింగ్ సిర్సా (ఎన్‌సీటీ ఢిల్లీ); శ్రీ రావు నర్బీర్ సింగ్ (హర్యానా); మరియు, శ్రీ అరుణ్ కుమార్ నక్సేనా (ఉత్తర ప్రదేశ్) పర్చువల్‌గా సమావేశం లో పాల్గొన్నారు. శ్రీ నరేంద్ర భూషణ్, కార్యదర్శి మరియు డాక్టర్ అమన్‌దీప్ గార్గ్, మరియు ఛైర్మన్ టర్కీలోని అంటాల్యా నుండి పర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ తరుణ్ పిథోడే, సభ్య కార్యదర్శి, అంఖిఓ, ఔఖీ రాష్ట్రాలు సాధించిన పురోగతిని వివరించగా, శ్రీ రాజేష్ వర్మ, ఛైర్‌పర్సన్, అంఖిఓ, వివిధ రాష్ట్రాల కార్యా చరణ ప్రణాళికల క్షేత్రస్థాయి అమలు మరియు వివిధ రంగా లలో ఇంకా తీసుకోవలసిన చర్య లపై ఒక అవలోకనాన్ని అందించారు. శీతాకాలంలో కాలుష్యం తీవ్రమవుతున్న నేపథ్యంలో, కేంద్ర మంత్రి అన్ని ఏజెన్సీలు కేవలం ప్రణాళికలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కఠినమైన, కాలపరిమితితో కూడిన, సమన్వయంతో కూడిన అమలును నిర్ధారించాలని ఆదేశించారు. వాయు కాలుష్యానికి రాష్ట్ర సరిహద్దులతో సంబంధం లేదని నొక్కిచెబుతూ, ఎన్‌సిఆర్ అంతటా ఒకే రకమైన కాలుష్య నియంత్రణ చర్యలను సమన్వయంతో అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ల ద్వారా రియల్-టైమ్ పర్యవేక్షణ ఉండాలని, ఉల్లంఘనలకు క్షేత్రస్థాయి అధికారులు నేరుగా జవాబుదారీగా ఉండాలని కూడా శ్రీ యాదవ్ నొక్కిచెప్పారు. హర్యానాలోని 7 నగరాలకు, యూపీలోని 4 నగరాలకు, రాజస్థాన్‌లోని 4 నగరాలకు కార్యదర్శి స్థాయి అధికారులను నామినేట్ చేసి, క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా కాలుష్య నియంత్రణ చర్యల అమలుకు వారిని బాధ్యులను చేయాలని, అలాగే ప్రతి వారం అంఖిఓకు నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించారు. పనితీరు కనబరచని అధికారులకు నోటీసులు జారీ చేయాలని అంఖిఓను కోరారు.

సంబంధిత రాష్ట్రాలన్నీ తప్పనిసరిగా ఏఎన్‌పిఆర్ కెమెరాలను ఏర్పాటు చేయాలని, అలా చేయడంలో విఫలమైతే 30.11.2026 తర్వాత బాధ్యతారహితంగా ప్రవర్తించిన రవాణా శాఖ అధికారులపై అంఖిఓ క్రిమినల్ విచారణ ప్రారంభిస్తుందని శ్రీ యాదవ్ మరింతగా నొక్కిచెప్పారు. పదేపదే ఆదేశాలు జారీ చేసినప్పటికీ వాయు కాలుష్య నియంత్రణ పరికరాల ఏర్పాటుకు ఆర్డర్లు కూడా ఇవ్వని, నిబంధనలకు విరుద్ధంగా కాలుష్యాన్ని కలిగిస్తున్నట్లు గుర్తించిన 191 పరిశ్రమలను తక్షణమే సీల్ చేయాలని అఖఅని ఆదేశించడం జరిగింది. తక్షణ దిద్దుబాటు చర్యలు తీసుకునేందుకు, పర్యావరణ, పర్యావరణ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి, గృహ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి, అఖఅ ఛైర్మన్, మరియు అంఖిఓ ఛైర్‌పర్సన్‌లతో పాటు ఇతర సీనియర్ అధికారులు, ఆయా రాష్ట్రాల హాట్‌స్పాట్ కార్యాచరణ ప్రణాళికలను క్రమం తప్పకుండా సమీక్షిస్తారని తెలిపారు. కేంద్ర పర్యావరణ మంత్రి, సంబంధిత రాష్ట్ర మంత్రులతో కలిసి క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి తనిఖీలు కూడా చేపడతారని శ్రీ యాదవ్ పేర్కొన్నారు.

ఖమ్మం జిల్లా జైలు సూపరింటెండెంట్‌గా రామయ్య యడారి బాధ్యతల స్వీకరణ

ఖమ్మం, నవంబర్ 14: ఖమ్మం జిల్లా జైలు నూతన సూపరింటెండెంట్‌గా రామయ్య యడారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా జైళ్ల శాఖ డిప్యూటీ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఆయనకు పదోన్నతి కల్పిస్తూ ఖమ్మం జిల్లా జైలు సూపరింటెండెంట్‌గా నియమించారు. జైళ్ల శాఖలో సుదీర్ఘ అనుభవంతో పాటు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ గుర్తింపు పొందిన ఆయనకు ప్రతిష్టాత్మకమైన ఖమ్మం జిల్లా జైలు బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

రామయ్య యడారి తెలంగాణ జైళ్ల శాఖ ప్రధాన కార్యాలయంలో వివిధ హోదాల్లో సుమారు 15 సంవత్సరాల పాటు సేవలందించారు. అంతేకాకుండా తెలంగాణ సచివాలయంలో జైళ్ల శాఖ ప్రతినిధిగా లైజాన్ అధికారిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ క్రమంలో పరిపాలనా వ్యవహారాలు, శాఖాపరమైన సమన్వయం, విధుల నిర్వహణలో విశేష అనుభవాన్ని సంపాదించారు.

రామయ్య యడారి సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 2024 జనవరి 26న ప్రతిష్టాత్మక రాష్ట్రపతి పతకంతో సత్కరించింది. అదేవిధంగా డీజీపీలు, ఐజీపీలు, జిల్లా కలెక్టర్ల నుంచి పలు పతకాలు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. విధి నిర్వహణలో ఆయన కనబరిచిన ప్రతిభకు లభించిన ఈ గుర్తింపులు సేవల పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

ఉమ్మడి ఖమ్మం జిల్లా మణుగూరు మండలం రామానుజవరం గ్రామానికి చెందిన రామయ్య యడారి, తన సొంత జిల్లాలోని ప్రతిష్టాత్మక ఖమ్మం జిల్లా జైలు సూపరింటెండెంట్‌గా నియమితులు కావడంపై స్థానికులు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా జైలు అధికారులు, వివిధ సబ్‌జైళ్ల అధికారులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. 15 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో ఖమ్మం జిల్లా జైలు పరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆక్రమణల చెరలో ఫుట్‌పాత్‌లు..

ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు!
సారపాక ప్రధాన రహదారిపై విచ్చలవిడిగా ఆక్రమణలు
డ్రైనేజీలను దాటి రోడ్డుపైకి వచ్చిన వ్యాపార సముదాయాలు
పాదచారులకు తప్పని ఇబ్బందులు.. పట్టించుకోని అధికారులు
ఆక్రమణలు తొలగించాలని స్థానికుల డిమాండ్

ఖమ్మం, నవంబర్ 14: సారపాక ప్రధాన జాతీయ రహదారిపై ఆక్రమణలు రోజురోజుకూ పెరుగుతుండటంతో వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రహదారికి ఇరువైపులా పాదచారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురికావడంతో ప్రజలు రోడ్డుపైనే నడవాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు దుకాణాలు ఫుట్‌పాత్‌లను దాటి రహదారిపైకి విస్తరించడంతో పాటు వ్యాపార సముదాయాలు డ్రైనేజీలను సైతం ఆక్రమించుకుంటున్నాయి. దీంతో రహదారి విస్తీర్ణం తగ్గిపోయి ట్రాఫిక్ సమస్యలు తీవ్రమవుతున్నాయి.


ప్రధాన కూడలితోపాటు జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణాల ముందు ఆక్రమణలు పెరగడంతో వాహనాల రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా రద్దీ సమయాల్లో వాహనాలు నెమ్మదిగా కదలాల్సి వస్తోంది. ఫుట్‌పాత్‌లు అందుబాటులో లేకపోవడంతో పాదచారులు వాహనాల మధ్య నుంచే రాకపోకలు సాగించాల్సి వస్తోంది. వృద్ధులు, విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

సారపాకలో పెరుగుతున్న ఆక్రమణల సమస్యపై గతంలో అఖిలపక్ష నాయకులు సమావేశమై వాటిని తొలగించాలని నిర్ణయించినట్లు స్థానికులు గుర్తుచేస్తున్నారు. అయితే ఆ నిర్ణయం ఇప్పటివరకు కార్యరూపం దాల్చకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అఖిలపక్ష సమావేశంలో తీర్మానం చేసినప్పటికీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు.

గ్రామ పరిధిలోని ప్రధాన రహదారిపై ఆక్రమణలు పెరుగుతున్నా సారపాక గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌పాత్‌లు, డ్రైనేజీలను ఆక్రమించిన వాటిని గుర్తించి నిబంధనల ప్రకారం తొలగించాలని కోరుతున్నారు. రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ప్రజల ట్రాఫిక్ కష్టాలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నెహ్రూ నాటిన అభివృద్ధి విత్తనాలే నేడు మహావృక్షాలై దేశ ప్రజలకు ఫలాలందిస్తున్నాయి: జగ్గారెడ్డి

– దేశ నిర్మాణానికి బలమైన పునాదులు వేసిన మహానేత నెహ్రూ..
వ్యవసాయం, పరిశ్రమలు, విద్యారంగాల అభివృద్ధికి విశేష కృషి
– సంగారెడ్డి, మెదక్ ప్రాంతాల పారిశ్రామిక ప్రగతిలో నెహ్రూ-గాంధీ కుటుంబం పాత్ర మరువలేనిది



సంగారెడ్డి నవంబరు 14(నేటి నిజం ప్రతినిధి) స్వాతంత్ర్యం అనంతరం అనేక సవాళ్లతో సతమతమవుతున్న భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, దేశ నిర్మాణానికి బలమైన పునాదులు వేసిన మహానాయకుడు తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కొనియాడారు. నెహ్రూ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఐబీ జంక్షన్ వద్ద నిర్వహించిన వేడుకల్లో ఆయన విగ్రహానికి జగ్గారెడ్డి, టీజీఐఐసీ మాజీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. దేశ తొలి ప్రధానిగా నెహ్రూ బాధ్యతలు చేపట్టిన సమయంలో ఆహార కొరత, పరిశ్రమల లేమి, మౌలిక వసతుల కొరత వంటి అనేక సమస్యలు దేశాన్ని చుట్టుముట్టాయని గుర్తుచేశారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ దూరదృష్టితో వ్యవహరిస్తూ వ్యవసాయం, పారిశ్రామిక, విద్యారంగాల అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. నాగార్జునసాగర్ వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు, ఐఐటీలు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థల ఏర్పాటుకు నెహ్రూ చేసిన కృషి దేశ ప్రగతికి బాటలు వేసిందని పేర్కొన్నారు.

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఎన్నికల ప్రక్రియకు పటిష్టమైన పునాదులు వేశారని, శాసన, న్యాయ వ్యవస్థల బలోపేతానికి కృషి చేశారని అన్నారు. రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ బలమైన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చిన నాయకుడిగా నెహ్రూ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు.

నెహ్రూ అనంతరం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రులుగా దేశాభివృద్ధికి ఎనలేని సేవలందించారని జగ్గారెడ్డి గుర్తుచేశారు. సోనియాగాంధీకి రెండుసార్లు ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినప్పటికీ పదవిని స్వీకరించకుండా దేశసేవకే ప్రాధాన్యతనిచ్చారని అన్నారు. నెహ్రూ?గాంధీ కుటుంబం దేశం కోసం చేసిన సేవలు, త్యాగాలు, బలిదానాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.

ముఖ్యంగా సంగారెడ్డి, మెదక్ ప్రాంతాల పారిశ్రామిక అభివృద్ధిలో నెహ్రూ?గాంధీ కుటుంబం పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ఏర్పాటైన ఓడీఎఫ్, బీహెచ్ఈఎల్, బీడీఎల్ వంటి ప్రతిష్టాత్మక పరిశ్రమలు ఈ ప్రాంతానికి పారిశ్రామిక గుర్తింపును తీసుకురావడంతో పాటు వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించాయని వివరించారు. సింగూరు, మంజీర ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు తాగునీరు, సాగునీటి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు.

నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు నాడు దేశాభివృద్ధి కోసం నాటిన విత్తనాలే నేడు మహావృక్షాలుగా ఎదిగి ప్రజలకు నీడనిస్తూ, ఫలాలను అందిస్తున్నాయని జగ్గారెడ్డి అభివర్ణించారు. ఆనాడు ఏర్పాటు చేసిన పరిశ్రమలు, నిర్మించిన ప్రాజెక్టుల ప్రయోజనాలను నేటికీ దేశ ప్రజలు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో నెహ్రూ-గాంధీ కుటుంబం అందించిన సేవలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు.

కన్నతండ్రికి కూతురే తలకొరివి.. కన్నీటి వీడ్కోలు!

కుమారులు లేకపోవడంతో అంత్యక్రియల బాధ్యత తీసుకున్న కుమార్తె
తండ్రికి తలకొరివి పెట్టి కడసారి వీడ్కోలు పలికిన కనకమ్మ
జాల గ్రామంలో ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించిన ఘటన

నల్గొండ, నవంబర్ 14: కన్నతండ్రి ప్రేమకు ఆడ, మగ అనే తేడా లేదని నిరూపించిందో కుమార్తె. అల్లారుముద్దుగా పెంచి పెద్ద చేసిన తండ్రి అకాల మరణంతో పుట్టెడు దుఃఖంలోనూ ధైర్యంగా నిలిచింది. కుమారులు లేని లోటు కనిపించకుండా తానే కొడుకై తండ్రికి కడసారి వీడ్కోలు పలికింది. సంప్రదాయాలకు అతీతంగా తండ్రిపై తనకున్న ప్రేమాభిమానాలను చాటిన ఆమెను చూసి గ్రామస్థులు కన్నీటిపర్యంతమయ్యారు.

మండలంలోని జాల గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు బత్తుల బాలయ్య శనివారం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆయన ఇంట్లో విషాదం అలుముకుంది. బాలయ్యకు కుమారులు లేకపోవడంతో అంత్యక్రియల బాధ్యతను ఆయన కుమార్తె కనకమ్మ స్వయంగా తీసుకుంది.

తండ్రికి కొడుకు లేడన్న లోటు రానివ్వకుండా తానే అంతిమ సంస్కారాలు నిర్వహిస్తానంటూ ముందుకొచ్చింది. హిందూ సంప్రదాయాల ప్రకారం కుమారుడు చేయాల్సిన కర్మకాండలను కన్నీటిని దిగమింగుకుంటూ పూర్తి చేసింది. అంతిమ యాత్రలో తండ్రి పాడె వెంట నడిచి, చితికి నిప్పంటించి కడసారి వీడ్కోలు పలికింది. కన్నతండ్రికి కుమార్తె తల కొరివి పెట్టిన ఈ హృదయ విదారక దృశ్యం అక్కడున్న వారందరినీ కలచివేసింది.

వృథాగా మిషన్ భగీరథ నీరు!



నల్గొండ, నవంబర్ 14: నూర్యాపేట మున్సిపల్ పరిధిలోని 36, 37 వార్డులను కలిపే రాజారాం కాలేజీ రోడ్డుపై మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీతో గత మూడు రోజులుగా తాగునీరు వృథాగా పోతోంది. రోడ్డుపై మూడు చోట్ల పైప్‌లైన్ దెబ్బతినగా, ఒకచోట నుంచి భారీగా నీరు బయటకు వస్తోంది. విలువైన తాగునీరు రోడ్డుపై ఏరులై పారుతుండటంతో వాహనదారులు, పాదచారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పైప్‌లైన్ లీకేజీ ఏర్పడి మూడు రోజులు గడుస్తున్నా సంబంధిత మున్సిపల్, మిషన్ భగీరథ అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఒకవైపు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం చెబుతుండగా, మరోవైపు విలువైన తాగునీరు ఇలా వృథా కావడంపై స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రాజారాం కాలేజీ రోడ్డుపై దెబ్బతిన్న పైప్‌లైన్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

అయ్యప్ప దీక్ష స్వీకరించిన ఎమ్మెల్యే రాజ్‌గోపాల్ రెడ్డి

100 మందికి పైగా కాంగ్రెస్ నాయకులు, అనుచరులతో కలిసి మాలధారణ
చండూరులో అయ్యప్ప ఆలయ విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఏర్పాట్ల పరిశీలన

నల్గొండ, నవంబర్ 14: ఉమ్మడి నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మున్సిపల్ కేంద్రంలో శనివారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్థానిక శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి భక్తిశ్రద్ధలతో అయ్యప్ప దీక్ష స్వీకరించారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఆయనకు మాలధారణ చేశారు. ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గానికి చెందిన 100 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అయ్యప్ప మాలను ధరించారు.

చండూరులో నూతనంగా నిర్మించిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ఈ నెల 14, 15, 16 తేదీల్లో మూడు రోజులపాటు విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే రాజ్‌గోపాల్ రెడ్డి ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించనున్న ప్రత్యేక పూజలు, ఇతర కార్యక్రమాల ఏర్పాట్లపై ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం దేవతామూర్తుల విగ్రహాల శోభాయాత్రలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిరుపేదలకు భరోసాగా ప్రజాపాలన..

నల్గొండ, నవంబర్ 14: నిరుపేదలకు అండగా నిలుస్తూ వారి కష్టసుఖాల్లో భాగస్వామి కావడమే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని జూకల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 533 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ మంజూరు పత్రాలను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వాయు కాలుష్యంపై చర్యలను ముమ్మరం చేసేందుకు తీసుకున్న చర్యలను కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి సమీక్షించారు



న్యూ ఢిల్లీ, నవంబర్ 14: కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి ఢిల్లీ, హర్యానా, ఉత్తర ప్రదేశ్ మరియు రాజస్థాన్ రాష్ట్రాలు చేపట్టిన చర్యలను అంచనా వేయడానికి ఈ రోజు ఒక సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించారు. వాయు కాలుష్య సంసిద్ధతను బలోపేతం చేయడానికి మరియు శ్రీ యాదవ్ మార్గదర్శకత్వంలో రూపొందించిన వివరణాత్మక కార్యాచరణ ప్రణాళికలలో ఇప్పటికే గుర్తించిన నియంత్రణ చర్యల సమర్థవంతమైన అమలును నిర్ధారించడానికి, మంత్రి గత ఏడాది కాలంలో ఎన్‌సీఆర్ రాష్ట్ర ప్రభుత్వాలు, పురపాలక సంస్థలతో 30కి పైగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు.

రాష్ట్ర పర్యావరణ మంత్రులు, సర్దార్ మంజిందర్ సింగ్ సిర్సా (ఎన్‌సీటీ ఢిల్లీ); శ్రీ రావు నర్బీర్ సింగ్ (హర్యానా); మరియు, శ్రీ అరుణ్ కుమార్ సక్సేనా (ఉత్తర ప్రదేశ్) వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ నరేంద్ర భూషణ్, కార్యదర్శి మరియు డాక్టర్ అమన్‌దీప్ గార్గ్, మరియు చైర్మన్ టర్కీలోని అంటాల్యా నుండి వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ తరుణ్ పిథోడే, సభ్య కార్యదర్శి, రాష్ట్రాలు సాధించిన పురోగతిని వివరించగా, శ్రీ రాజేష్ వర్మ, చైర్‌పర్సన్, అంఖీఓ, వివిధ రాష్ట్రాల కార్యాచరణ ప్రణాళికల క్షేత్రస్థాయి అమలు మరియు వివిధ రంగాలలో ఇంకా తీసుకోవలసిన చర్యలపై ఒక అవలోకనాన్ని అందించారు.

శీతాకాలంలో కాలుష్యం తీవ్రమవుతున్న నేపథ్యంలో, కేంద్ర మంత్రి అన్ని ఏజెన్సీలు కేవలం ప్రణాళికలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కఠినమైన, కాలపరిమితితో కూడిన, సమన్వయంతో కూడిన అమలును నిర్ధారించాలని ఆదేశించారు. వాయు కాలుష్యానికి రాష్ట్ర సరిహద్దులతో సంబంధం లేదని నొక్కిచెబుతూ, ఎన్‌సీఆర్ అంతటా ఒకే రకమైన కాలుష్య నియంత్రణ చర్యలను సమన్వయంతో అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ల్ ద్వారా రియల్-టైమ్ పర్యవేక్షణ ఉండాలని, ఉల్లంఘనలకు క్షేత్రస్థాయి అధికారులు నేరుగా జవాబుదారీగా ఉండాలని కూడా శ్రీ యాదవ్ నొక్కిచెప్పారు. హర్యానాలోని 7 నగరాలకు, యూపీలోని 4 నగరాలకు, రాజస్థాన్‌లోని 4 నగరాలకు కార్యదర్శి స్థాయి అధికారులను నామినేట్ చేసి, క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా కాలుష్య నియంత్రణ చర్యల అమలుకు వారిని బాధ్యులను చేయాలని, అలాగే ప్రతి వారం అంఖీఓకు నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించారు. పనితీరు కనబరచని అధికారులకు నోటీసులు జారీ చేయాలని అంఖీఓను కోరారు.

సంబంధిత రాష్ట్రాలన్నీ తప్పనిసరిగా ఏఎన్‌పిఆర్ కెమెరాలను ఏర్పాటు చేయాలని, అలా చేయడంలో విఫలమైతే 30.11.2026 తర్వాత బాధ్యతారహితంగా ప్రవర్తించిన రవాణా శాఖ అధికారులపై సిఏక్యూఎం క్రిమినల్ విచారణ ప్రారంభిస్తుందని శ్రీ యాదవ్ మరింతగా నొక్కిచెప్పారు. పదేపదే ఆదేశాలు జారీ చేసినప్పటికీ వాయు కాలుష్య నియంత్రణ పరికరాల ఏర్పాటుకు ఆర్డర్లు కూడా ఇవ్వని, నిబంధనలకు విరుద్ధంగా కాలుష్యాన్ని కలిగిస్తున్నట్లు గుర్తించిన 191 పరిశ్రమలను తక్షణమే సీల్ చేయాలని సిపిసిబి ఆదేశించడం జరిగింది. తక్షణ దిద్దుబాటు చర్యలు తీసుకునేందుకు, పర్యావరణ, పర్యావరణ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి, గృహ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి, అఖఅ చైర్మన్, మరియు సిఏక్యూఎం చైర్‌పర్సన్‌లతో పాటు ఇతర సీనియర్ అధికారులు, ఆయా రాష్ట్రాల హాట్‌స్పాట్ కార్యాచరణ ప్రణాళికలను క్రమం తప్పకుండా సమీక్షిస్తారని తెలిపారు. కేంద్ర పర్యావరణ మంత్రి, సంబంధిత రాష్ట్ర మంత్రులతో కలిసి క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి తనిఖీలు కూడా చేపడతారని శ్రీ యాదవ్ పేర్కొన్నారు.

ఆన్‌జాబ్ శిక్షణతో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు!

నిజామాబాద్, నవంబర్ 14: విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గూడూరి మల్లేశం అన్నారు. కళాశాలలో ఒకేషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు బిక్కనూర్ మండల కేంద్రంలో క్షేత్రస్థాయిలో పొందుతున్న ఆన్‌జాబ్ శిక్షణ కేంద్రాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నేర్చుకుంటున్న అంశాలను పరిశీలించారు.

ఎలక్ట్రికల్ కోర్సు చదువుతున్న విద్యార్థులు మోటార్ వైండింగ్ షాపుల్లో శిక్షణ పొందుతుండగా, అకౌంటెంట్ అండ్ టాక్సేషన్, ఆఫీస్ అసిస్టెంట్‌షిప్ కోర్సుల విద్యార్థులు పట్టణంలోని వివిధ బ్యాంకుల్లో శిక్షణ పొందుతున్నారు. ఆయా కేంద్రాల్లో విద్యార్థులు నేర్చుకుంటున్న పనితీరును ప్రిన్సిపాల్ పరిశీలించారు.



వరద కాలువ లీకేజీకి తక్షణ మరమ్మతులు చేపట్టాలి

అధికారులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదేశం

24వ కిలోమీటర్ వద్ద దెబ్బతిన్న కాలువ లైనింగ్

సాగునీరు వృథా కాకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సూచన

నిజామాబాద్, నవంబర్ 14: కమ్మర్‌పల్లి మండల కేంద్రం శివారులోని వరద కాలువ 24వ కిలోమీటర్ వద్ద దెబ్బతిన్న లైనింగ్‌కు తక్షణమే మరమ్మతులు చేపట్టి, నీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

కాలువ లైనింగ్ దెబ్బతిని రంధ్రం ఏర్పడటంతో నీరు వృథాగా పోతున్న విషయాన్ని కమ్మర్‌పల్లి మండల రైతులు శనివారం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన వరద కాలువ డీఈ గణేశ్‌కు ఫోన్ చేసి సమస్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.

కాలువ లైనింగ్ కొంతమేర లోపలికి జరిగి దెబ్బతిన్నట్లు డీఈ వివరించారు. గత వారమే ఏఈతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు. మరమ్మతుల కోసం జీవో 45 కింద అంచనాలు రూపొందించి పంపిస్తామని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల కింద పనులు త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రస్తుతం కాలువలో నీరు లేకపోయినప్పటికీ, రానున్న రోజుల్లో నీటి ప్రవాహం ప్రారంభమైనప్పుడు లీకేజీని అరికట్టకపోతే విలువైన సాగునీరు వృథా అయ్యే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. కాలువ కట్ట వెడల్పు బాగానే ఉందని, రంధ్రం ఏర్పడిన చోట మరమ్మతులు త్వరగా పూర్తి చేస్తామని డీఈ తెలిపారు.

ఈ సమస్యను ఎస్ఈ, ఈఈ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లి, వారి సమన్వయంతో వీలైనంత త్వరగా మరమ్మతులు పూర్తి చేయించాలని డీఈ గణేశ్‌కు ఎమ్మెల్యే సూచించారు. రైతులకు సాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నీటి వృథాను అరికట్టేందుకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని వేముల ప్రశాంత్‌రెడ్డి స్పష్టం చేశారు.


నెహ్రూ వేసిన అభివృద్ధి పునాదులే నేటి ప్రగతికి బాటలు

దేశ నిర్మాణానికి బలమైన పునాదులు వేసిన తొలి ప్రధాని

వ్యవసాయం, పరిశ్రమలు, విద్యారంగాల అభివృద్ధికి విశేష కృషి

సంగారెడ్డి, మెదక్ పారిశ్రామిక ప్రగతిలో కాంగ్రెస్ ప్రభుత్వాల పాత్ర కీలకం

నెహ్రూ జయంతి వేడుకల్లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



సంగారెడ్డి, నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): స్వాతంత్ర్యం అనంతరం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, దేశ నిర్మాణానికి బలమైన పునాదులు వేసిన మహానేత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కొనియాడారు. నెహ్రూ ప్రధానిగా దేశంలో నాటిన అభివృద్ధి విత్తనాలే నేడు మహావృక్షాలుగా ఎదిగి ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని పేర్కొన్నారు.

నెహ్రూ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఐబీ జంక్షన్ వద్ద శనివారం నిర్వహించిన వేడుకల్లో జగ్గారెడ్డి, టీజీఐఐసీ మాజీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో వ్యవసాయం, పరిశ్రమలు, విద్యారంగాల అభివృద్ధికి నెహ్రూ విశేష కృషి చేశారని తెలిపారు. నాగార్జునసాగర్ వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు, ఐఐటీలు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థల ఏర్పాటుతో దేశ ప్రగతికి బాటలు వేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఎన్నికల ప్రక్రియకు పునాదులు వేసి, శాసన, న్యాయ వ్యవస్థల పటిష్ఠతకు కృషి చేశారని అన్నారు. రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ బలహీన వర్గాలకు అండగా నిలిచే పాలన అందించారని కొనియాడారు.

నెహ్రూ తర్వాత ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రులుగా దేశాభివృద్ధికి విశేష సేవలందించారని గుర్తుచేశారు. సోనియాగాంధీకి రెండుసార్లు ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినప్పటికీ ఆ పదవిని స్వీకరించకుండా దేశసేవకే ప్రాధాన్యమిచ్చారని పేర్కొన్నారు. నెహ్రూ–గాంధీ కుటుంబం దేశం కోసం చేసిన త్యాగాలు, బలిదానాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.

సంగారెడ్డి, మెదక్ ప్రాంతాల పారిశ్రామిక అభివృద్ధిలో నెహ్రూ–గాంధీ కుటుంబం పాత్ర ఎంతో గొప్పదని జగ్గారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ఓడీఎఫ్, బీఈఎల్, బీడీఎల్ వంటి ప్రతిష్టాత్మక పరిశ్రమలు ఏర్పాటై వేలాది మందికి ఉపాధి కల్పించాయని తెలిపారు. సింగూరు, మంజీర ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంత ప్రజలకు తాగునీరు, సాగునీటి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు.

నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు వేసిన అభివృద్ధి పునాదుల ఫలాలను నేటికీ ప్రజలు అనుభవిస్తున్నారని అన్నారు. వారు నెలకొల్పిన పరిశ్రమలు, ప్రాజెక్టులు దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. దేశ నిర్మాణం కోసం నెహ్రూ–గాంధీ కుటుంబం చేసిన సేవలు, త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జగ్గారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.

క్రీడాకారుల భవిష్యత్తుకు 2 శాతం రిజర్వేషన్ భరోసా

–బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి



నిజామాబాద్, నవంబర్ 14: క్రీడాకారుల భవిష్యత్తుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసా కల్పించారని, విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో 2 శాతం రిజర్వేషన్ ద్వారా క్రీడల్లో రాణించే వారికి మెరుగైన అవకాశాలు లభిస్తున్నాయని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఓటమికి కుంగిపోకుండా పట్టుదలతో సాధన చేస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చని క్రీడాకారులకు సూచించారు.

కమ్మర్‌పల్లి స్టేడియంలో శనివారం నిర్వహించిన 12వ రాష్ట్ర స్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. రాష్ట్రంలోని 21 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు, ఆతిథ్యమిస్తున్న స్థానిక క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమ్మర్‌పల్లిలో ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ నిర్వహించడం బాల్కొండ నియోజకవర్గానికి గర్వకారణమన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నిర్మించిన స్టేడియం వల్లే నేడు ఇక్కడ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించుకునే అవకాశం కలిగిందని పేర్కొన్నారు. స్టేడియంలో ఇంకా కొన్ని అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రహరీ గోడ నిర్మాణంతోపాటు నాణ్యమైన రహదారి సౌకర్యం కల్పించాల్సి ఉందని తెలిపారు. తగిన అవకాశం వచ్చిన వెంటనే ఈ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

త్వరలో పంజాబ్‌లో జరగనున్న జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు తెలంగాణ జట్టును ఈ టోర్నమెంట్ నుంచే ఎంపిక చేయనున్నట్లు ఆల్ ఇండియా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ శోభన్ తెలిపారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కమ్మర్‌పల్లిలో జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు నిర్వహించాలన్న ప్రతిపాదనకు ఆయన సానుకూలంగా స్పందించారు. వచ్చే ఏడాది అన్ని వసతులతో జాతీయ స్థాయి పోటీలను ఘనంగా నిర్వహించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కొత్తపల్లి హరిక అశోక్, ఉప సర్పంచ్ కొత్తపల్లి అశోక్, నాయకులు, గ్రామస్తుల సహకారం కూడా ఉంటుందని తెలిపారు.

క్రీడాకారుల భవిష్యత్తు కోసం కేసీఆర్ విద్య, ఉద్యోగాల్లో 2 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసి ప్రత్యేక జీవో జారీ చేశారని వేముల ప్రశాంత్‌రెడ్డి గుర్తు చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ అవకాశాలు లభిస్తాయని వివరించారు. ప్రతి 100 ప్రభుత్వ ఉద్యోగాల్లో రెండు ఉద్యోగాలు క్రీడాకారులకు కేటాయించే అవకాశం ఉందని తెలిపారు. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు, ఆర్మీ, పోలీసు, బ్యాంకులు, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనూ స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగ అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు.

బాల్కొండ నియోజకవర్గం క్రీడలకు నిలయంగా మారిందని, ఇక్కడ కబడ్డీ, వాలీబాల్, సాఫ్ట్‌బాల్ వంటి క్రీడల్లో రాష్ట్ర స్థాయి పోటీలు ఎక్కువగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి మల్లేష్ గౌడ్ కృషి ఎంతో ఉందని కొనియాడారు. ఆర్మూర్, బాల్కొండ ప్రాంతాల వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు అంకితభావంతో క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నారని అభినందించారు.

వారం రోజుల క్రితం వేల్పూర్‌లో గంగామోహన్, భూషణ్‌లు స్థానికంగా శిక్షణ పొందిన ముగ్గురు జాతీయ స్థాయి, నలుగురైదుగురు రాష్ట్ర స్థాయి క్రీడాకారులను పరిచయం చేయడం ఆనందంగా అనిపించిందన్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన భవిష్య జాతీయ స్థాయిలో 'బెస్ట్ ప్లేయర్' అవార్డు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో ఆడిన ముగ్గురు స్థానిక క్రీడాకారులు భవిష్యత్తులో భారత జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. స్థానిక క్రీడాకారులకు క్రీడా కిట్ అందించాలని గంగామోహన్, భూషణ్ కోరగా, ఈ విషయంపై దయానందరెడ్డితో ఇప్పటికే మాట్లాడానని, త్వరలోనే కిట్ అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక దృఢత్వం అలవడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరించే మనోధైర్యాన్ని క్రీడలు అందిస్తాయని చెప్పారు. పంజాబ్‌లో జరిగే జాతీయ పోటీలకు ఎంపికైతే మరింత కఠోర సాధన చేసి రాష్ట్ర, దేశ కీర్తిని ఇనుమడింపజేయాలని సూచించారు. ఎంపిక కాకపోయినా నిరాశ చెందకుండా, రాష్ట్ర స్థాయికి చేరుకోవడమే గొప్ప విజయంగా భావించి మరింత పట్టుదలతో ప్రయత్నించాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి సర్పంచ్ హరిక అశోక్, ఉప సర్పంచ్ అశోక్, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రటరీ శోభన్, తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్, టోర్నమెంట్ సమన్వయకర్త, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగామోహన్, కమ్మర్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్ రేగుంట దేవేందర్, మోర్తాడ్ సర్పంచ్ ఆనంద్, కమ్మర్‌పల్లి వీడీసీ అధ్యక్షుడు మల్యాల సుభాష్‌గౌడ్, పీఈటీలు భూషణ్, మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ గడ్డం స్వామి, మాజీ ఎంపీటీసీ మైలారం సుధాకర్, అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థినికి రెడ్డి సేవా సమితి ఆర్థిక చేయూత!

ఎంబీబీఎస్ చదువుతున్న నిరుపేద విద్యార్థినికి రూ.25 వేల ప్రోత్సాహకం

ఉన్నత విద్యకు అండగా నిలిచిన వనపర్తి రెడ్డి సేవా సమితి

విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యమన్న సమితి ప్రతినిధులు

మహబూబ్‌నగర్, నవంబర్ 14 నిరుపేద విద్యార్థిని వైద్య విద్యకు ఆర్థిక చేయూత అందిస్తూ వనపర్తి జిల్లా రెడ్డి సేవా సమితి తన ఉదారతను చాటుకుంది. ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థిని పుచ్చల నికితకు రూ.25 వేల ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేసింది. కొత్తకోట మండలం అప్పరాల గ్రామానికి చెందిన పుచ్చల నికిత, నరసింహారెడ్డి కుమార్తె. ఆమె ప్రస్తుతం వికారాబాద్‌లోని మహావీర్ కాలేజ్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఎంబీబీఎస్ తృతీయ సంవత్సరం చదువుతోంది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె వైద్య విద్యను కొనసాగించేందుకు చేయూతనివ్వాలనే ఉద్దేశంతో సమితి తరఫున రూ.25 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందించారు.

రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు తలకంటి నారాయణరెడ్డి, కార్యదర్శి మేగా రెడ్డి, కర్కాల మధుసూదన్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థులను విద్యాపరంగా ప్రోత్సహించడం, ఉన్నత చదువులకు ఆర్థికంగా అండగా నిలవడం తమ సమితి ప్రధాన లక్ష్యమని తెలిపారు. తమ చదువుకు ఆర్థిక సహాయం అందించిన రెడ్డి సేవా సమితి ప్రతినిధులకు విద్యార్థిని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రెడ్డి సోదరులు పాల్గొన్నారు.

కురుమూర్తి జాతరకు ప్రత్యేక బస్సులు



మహబూబ్‌నగర్, నవంబర్ 14ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగే ప్రసిద్ధ కురుమూర్తి జాతరకు ఆదివారం నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు నాగర్‌కర్నూల్ ఆర్టీసీ డిపో మేనేజర్ యాదయ్య తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

శుక్రవారం నాగర్‌కర్నూల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జాతరలు, పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులను అందుబాటులోకి తెస్తోందన్నారు. కురుమూర్తి జాతరకు బస్సు టికెట్ ధర రూ.200గా నిర్ణయించినట్లు తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు.

కురుమూర్తి జాతరలో భాగంగా ఈ నెల 16న నిర్వహించే ఉద్దాల ఉత్సవానికి నాగర్‌కర్నూల్ డిపో నుంచి 20 బస్సులను అందుబాటులో ఉంచనున్నట్లు డీఎం తెలిపారు. భక్తుల రద్దీని బట్టి అవసరమైతే మరిన్ని బస్సులను నడుపుతామని పేర్కొన్నారు.

అదేవిధంగా అరుణాచలం, కోయంబత్తూరు, భద్రాచలం, పర్ణశాల, వేయిస్తంభాల గుడి, అయోధ్య, కాశీ, శబరిమల వంటి పుణ్యక్షేత్రాలకు సూపర్ లగ్జరీ బస్సులు నడపనున్నట్లు యాదయ్య వెల్లడించారు. ఈ నెల 24న అరుణాచలానికి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అనంతరం జాతర ప్రత్యేక బస్సులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ జోగమ్మ, అధికారి రాజేష్, ఆర్టీసీ సంక్షేమ సంఘం నాయకులు వి.ఎస్. నారాయణ, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులు, గృహనిర్బంధాలతో ప్రజాభిప్రాయాన్ని అణచలేరు

సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలి: బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెగంకటేశ్వర్ గౌడ్



ఆదిలాబాద్, నవంబర్ 14: అరెస్టులు, గృహనిర్బంధాలతో ప్రజాభిప్రాయాన్ని అణచివేయలేరని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న భారత్ సమ్మిట్‌కు వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో, ఆ కార్యక్రమానికి హాజరుకాకుండా చెన్నూరు సీఐ బన్సీలాల్ నేతృత్వంలోని పోలీసుల బృందం తనను గృహ నిర్బంధంలో ఉంచిందని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఏడాది రూ.27 కోట్లు ఖర్చు చేసి నిర్వహించిన భారత్ సమ్మిట్ ద్వారా ఎవరికి ప్రయోజనం చేకూరిందో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించే 40 ఇస్లామిక్ దేశాల ప్రతినిధులు, కమ్యూనిజం పేరుతో నియంతృత్వాన్ని ప్రోత్సహించే ఇతర దేశాల ప్రతినిధులు, జార్జ్ సోరోస్ వంటి వ్యక్తులు, ప్రపంచ ప్రజాస్వామ్య దేశాల్లో అలజడులు సృష్టిస్తున్న ప్రోగ్రెసివ్ అలయన్స్, ప్రోగ్రెసివ్ ఇంటర్నేషనల్ సంస్థలకు ఈ సమ్మిట్‌లో భాగస్వామ్యం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేస్తోందని ఆరోపించారు. ప్రోగ్రెసివ్ అలయన్స్ సంస్థలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ శాశ్వత సభ్యుడిగా ఉండటం గమనార్హమని అన్నారు.

ఈ సంస్థల ప్రేరణతో నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాల్లో అలజడులు సృష్టించి, ప్రజాస్వామ్యాన్ని కూలదోసి నియంతృత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చాయని వెంకటేశ్వర్ గౌడ్ ఆరోపించారు. వాటి సహకారంతో 2029లోపు దేశంలో అలజడులు సృష్టించి, స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఇలాంటి ప్రయత్నాలను బీజేపీ కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ సాగనివ్వరని హెచ్చరించారు.

ఈ నందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి గర్రెవల్లి వెంకట నరసయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కాగిత వెంకటేష్, మాణిక, రైతు శంకర్, చెన్నూరు రూరల్ అధ్యక్షుడు బుర్ర రాజశేఖర్ గౌడ్, నాయకులు వెంకట్, సాటారి వెంకటేష్ తదితరులు వెంకటేశ్వర్ గౌడ్‌కు సంఘీభావం తెలిపారు.

భారత్ సమ్మిట్, సంబంధిత సంస్థలు, దేశాలపై వెంకటేశ్వర్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఆరోపణల రూపంలో ఉన్నాయి. అందువల్ల వార్తలో వాటిని ఆయన వ్యాఖ్యలు గానే పేర్కొన్నాం. సంస్థల పేర్లు, రూ.27 కోట్ల వ్యయం, ఇతర వివరాలను ప్రచురణకు ముందు ధ్రువీకరించండి.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు జడలపేట విద్యార్థి ఎంపిక

12వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొననున్న మహమ్మద్ అబూబకర్

ఈ నెల 13 నుంచి 15 వరకు కమ్మరపల్లిలో పోటీలు

జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఉపాధ్యాయుల ఆకాంక్ష

వరంగల్, నవంబర్ 14: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జడలపేట పాఠశాలకు చెందిన వడ్డే తరగతి విద్యార్థి మహమ్మద్ అబూబకర్ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. నిజామాబాద్ జిల్లా కమ్మరపల్లిలో ఈ నెల 13, 14, 15 తేదీల్లో నిర్వహిస్తున్న 12వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో అతడు పాల్గొననున్నట్లు ఎంపికకు సంబంధించిన ప్రధానోపాధ్యాయురాలు కె. వాసంతి తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నూకల లింగయ్య విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కర్రు లక్ష్మి ప్రతాపరెడ్డి, ఏఏపీసీ చైర్మన్ స్వప్న, ఉపాధ్యాయులు మధు, లక్ష్మి, పావని, లావణ్య, రజిత, శరత్ బాబు, రఘుపతి, విద్యార్థులు తదితరులు మహమ్మద్ అబూబకర్‌కు అభినందనలు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పింఛన్లు అందించడమే లక్ష్యం

త్వరలో వృద్ధులకూ నూతన పింఛన్లు: ప్రభుత్వ విప్ విజయరమణారావు



వరంగల్, నవంబర్ 14: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శనివారం సుల్తానాబాద్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదలు, మహిళలు, చేనేత, గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 286 మందికి, మండలంలోని 27 గ్రామ పంచాయతీల పరిధిలో 755 మందికి కలిపి మొత్తం 1,041 నూతన పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

మండల పరిధిలో 410 మంది దివ్యాంగులకు, 155 మంది ఒంటరి మహిళలకు, 48 మంది గీత కార్మికులకు, 130 మంది వితంతువులకు, 12 మంది చేనేత కార్మికులకు పింఛన్లు మంజూరయ్యాయని వివరించారు. మున్సిపాలిటీ పరిధిలో 57 మంది దివ్యాంగులకు, 17 మంది ఒంటరి మహిళలకు, 20 మంది గీత కార్మికులకు, నలుగురు చేనేత కార్మికులకు, 158 మంది వితంతువులకు పింఛన్లు మంజూరైనట్లు వెల్లడించారు.

వివిధ కారణాలతో పింఛన్లు పొందలేకపోయిన అర్హులు ఆందోళన చెందవద్దని, రీ-సర్వే ద్వారా అర్హులను గుర్తించి పింఛన్లు అందించే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నవంబర్ 19న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నూతన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో పింఛన్ నగదు జమ అవుతుందని తెలిపారు. త్వరలో వృద్ధులకు సైతం నూతన పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. వచ్చే ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో ఈ ప్రక్రియ ప్రారంభించి, మూడు నుంచి నాలుగు నెలల్లో అర్హులందరికీ పింఛన్లు అందించేలా కృషి చేస్తామని చెప్పారు.

రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం లేదని, రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని విజయరమణారావు తెలిపారు. రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసిన 24 గంటల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మండలంలో సుమారు 800 మంది ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారని, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని వివరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, డీఆర్డీఏ ఏపీడీ రవీందర్, కాంగ్రెస్ నాయకులు వినుపాల ప్రకాష్‌రావు, ధనాయక్ దామోదర్‌రావు, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్లు, సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పంటల మార్పిడికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలి

జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు పక్కాగా కార్యాచరణ

లాభదాయక ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి

చాగల్ రైతు వేదిక నుంచి వెబెక్స్ సమావేశంలో పాల్గొన్న అధికారులు

వరంగల్, నవంబర్ 14: రైతులకు లాభదాయకమైన పంటల సాగును ప్రోత్సహించడంతోపాటు వ్యవసాయ రంగంలో పంటల మార్పిడిని విస్తృతంగా అమలు చేసేందుకు జిల్లా, మండల, గ్రామస్థాయిల్లో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని ఉన్నతాధికారులు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు శనివారం పంటల మార్పిడి ప్రణాళికల రూపకల్పనపై ఉన్నతస్థాయి వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్, ఉద్యానవన శాఖ డైరెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని చాగల్ రైతు వేదిక వేదికైంది. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నర్సయ్య పాల్గొన్నారు. వీరితోపాటు డివిజన్ స్థాయి సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు, వ్యవసాయ, ఉద్యానవన విస్తరణ అధికారులు హాజరయ్యారు.

గ్రామస్థాయిలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని ఉన్నతాధికారులు సూచించారు. స్థానిక వాతావరణ, సాగు పరిస్థితులకు అనుగుణంగా రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చే పంటలను గుర్తించాలని తెలిపారు. జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు పక్కాగా పంటల మార్పిడి ప్రణాళికలు రూపొందించి, వాటి అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.

అగ్నిప్రమాద బాధిత వృద్ధురాలికి మైత్రి ఫౌండేషన్ అండ

రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకుల పంపిణీ

సుల్తానగరంలో బాధితురాలి ఇంటిని పరిశీలించి పరామర్శ

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే లక్ష్యమన్న ఫౌండేషన్ ప్రతినిధులు

మచిలీపట్నం, నవంబర్ 14: ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మైత్రి ఫౌండేషన్ మరోసారి తన సేవా స్ఫూర్తిని చాటుకుంది. అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయిన వృద్ధురాలికి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేసి ఆదుకుంది.

సుల్తానగరం గ్రామానికి చెందిన చిట్టిబొమ్మ సుబ్బారావమ్మ ఇల్లు నవంబర్ 12న జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న మైత్రి ఫౌండేషన్ సభ్యులు బాధితురాలిని పరామర్శించి, ప్రమాదం జరిగిన ఇంటిని పరిశీలించారు. ఆమె పరిస్థితిని తెలుసుకున్న అనంతరం రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు.

భర్తను కోల్పోయి, ముగ్గురు పిల్లలకు వివాహాలు జరిపించిన అనంతరం ఒంటరిగా జీవిస్తున్న సుబ్బారావమ్మకు అగ్నిప్రమాదం తీవ్ర ఇబ్బందులను మిగిల్చింది. ఈ నేపథ్యంలో ఆమెకు అండగా నిలిచిన ఫౌండేషన్ సభ్యులు మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా మైత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు కేసాని వేణుకుమార్ మాట్లాడుతూ.. మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా అగ్నిప్రమాదాలు, ఇతర విపత్కర పరిస్థితులు సంభవిస్తే ఫౌండేషన్ తక్షణమే స్పందిస్తుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో బాధితుల పరిస్థితులను పరిశీలించి, వారి అవసరాలకు అనుగుణంగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, బాధిత కుటుంబాల్లో ఆశలు నింపడం, సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడం తమ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని వివరించారు. దాతల సహకారం, సభ్యుల సేవా తత్పరతతో సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బందరు సుల్తానగరం డివిజన్ టీడీపీ ఇన్‌చార్జి వన రాజు, మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు వరప్రసాద్, సభ్యులు రాజేశ్వరరావు, మాణిక్యాలరావు పాల్గొన్నారు.

పుస్తక పఠనమే ఉజ్వల భవిష్యత్తుకు పునాది!

గ్రంథాలయాలు విద్యార్థులకు విజ్ఞాన సంపదను అందిస్తాయి

ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయానికి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి

గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఆదిలాబాద్, నవంబర్ 14: ఆదిలాబాద్: గ్రంథాలయాలు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తాయని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మాజీ ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో సరస్వతి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఎమ్మెల్యే వారోత్సవాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా పాయల్ శంకర్ మాట్లాడుతూ.. రోజు రోజుకూ గ్రంథాలయాలకు ఆదరణ పెరుగుతోందని అన్నారు. సమాజానికి విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయానికి పూర్వ వైభవం తీసుకొచ్చే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. గతంలోనూ గ్రంథాలయానికి అవసరమైన వనతులు నమకూర్చినట్లు గుర్తుచేశారు.

పుస్తక పఠనంతోనే ఉజ్వల భవిష్యత్తుతో పాటు శాశ్వత జ్ఞానం లభిస్తుందని అన్నారు. గ్రంథాలయంలో చదువుకుని పోటీ పరీక్షల్లో విజయం సాధించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన యువతీయువకులను ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానించాలని సూచించారు. వారిని ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చిత్రు, మున్సిపల్ చైర్‌పర్సన్ అనూష, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య, కౌన్సిలర్లు జోగు రవి, శ్రీకాంత్, మనోజ్, పోషాలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జనగామ షూటింగ్ బాల్ జట్టు

జూనియర్ బాలికల టోర్నమెంట్‌కు క్రీడాకారుల పయనం

క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన సంఘం ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్

మూడు రోజులపాటు జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలు



వరంగల్, నవంబర్ 14: ఈ నెల 14, 15, 16 తేదీల్లో మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నాయి.

ఈ సందర్భంగా జనగామ జిల్లా షూటింగ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ క్రీడాకారిణులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

క్రీడాకారులు ఆత్మవిశ్వాసంతో పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీలు దిలీప్‌కుమార్, సుధాకర్, సాంబరాజ్, రేణుక, మహాలక్ష్మి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే వికాసం.. పుస్తక పఠనంతో విజ్ఞానం

విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి: ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్

కరీంనగర్, నవంబర్ 14: : విద్యతోనే వికాసం సాధ్యమని, పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో శనివారం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విద్యార్థుల విజ్ఞాన వికాసానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. పాఠ్యపుస్తకాలతోపాటు వివిధ విజ్ఞాన సంబంధిత పుస్తకాలను చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్సీ, బీసీ స్టడీ సర్కిళ్ల ఏర్పాటుకు కృషి చేశామని తెలిపారు. గతంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న గ్రంథాలయ విద్యార్థుల కోరిక మేరకు భోజన వసతి కల్పించినట్లు పేర్కొన్నారు. రూ.కోటి వ్యయంతో గ్రంథాలయ భవనాన్ని మంజూరు చేయించి, దాదాపు నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. గురుకుల పాఠశాలల్లో వసతుల కొరతను అధిగమించేందుకు రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేసి పనులు ప్రారంభించినట్లు వివరించారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని ప్రారంభించేందుకు గ్రంథాలయ చైర్మన్ చొరవ చూపాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రంథాలయాల అభివృద్ధికి తన వంతుగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సం ఘనబట్ల దినేష్, డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, పీఏసీఎస్ చైర్మన్లు దామోదర్‌రావు, నవీన్ రావు, కౌన్సిలర్ మమత, రామ కృష్ణరెడ్డి, గ్రంథాలయ కార్యదర్శి శంకరయ్య, టీపీసీసీ కార్యదర్శి బండ శంకర్, సమిండ్ల శ్రీని వాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు సతీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జిల్లా యూత్ అధ్యక్షుడు బీరం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కొలువుల శిక్షణ.. విజయానికి తొలి మెట్టు!

300 మందికి రెండు నెలల పాటు ఉచిత శిక్షణ పూర్తి

ప్రిలిమినరీ, ఫిజికల్ పరీక్షల్లో అర్హత సాధిస్తే తదుపరి దశకు శిక్షణ

ఉచిత భోజనం, వసతి సదుపాయాలు కల్పిస్తాం: ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్, నవంబర్ 14:పోలీసు ఉద్యోగాలే లక్ష్యంగా కష్టపడి చదివి విజయం సాధించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అభ్యర్థులకు పిలుపునిచ్చారు. ఎస్సై, పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రెండు నెలల పాటు ఉచిత శిక్షణ పొందిన అభ్యర్థులు లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. ప్రిలిమినరీ, ఫిజికల్ పరీక్షల్లో అర్హత సాధించిన వారికి తదుపరి దశ శిక్షణను ఉచిత భోజనం, వసతి సదుపాయాలతో అందిస్తామని హామీ ఇచ్చారు.

స్థానిక డీటీసీ ప్రాంగణంలో 60 రోజుల పాటు నిర్వహించిన ఎస్సై, కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షల ఉచిత శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుంచి 300 మందికి పైగా అభ్యర్థులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. నిష్ణాతులైన అధ్యావకుల వద్ద శిక్షణ పొందారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ అఖిల్ మహాజన్ అభ్యర్థులకు పలు సూచనలు చేశారు.

ఈ నెల 29న ఎస్సై ప్రిలిమినరీ పరీక్ష, డిసెంబర్ 20న కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్షలు పూర్తయ్యే వరకు ప్రతి నిమిషాన్నీ విలువైనదిగా భావించాలని సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి సారించాలని, తల్లిదండ్రులు, అధ్యాపకుల సూచనలు పాటిస్తూ పోటీ పరీక్షలకు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని అన్నారు. కష్టపడి చదివిన వారికి విజయం తప్పకుండా లభిస్తుందని పేర్కొన్నారు.

శిక్షణలో భాగంగా అర్థమెటిక్, రీజనింగ్, జనరల్ స్టడీస్, ఇంగ్లిష్, భారత చరిత్ర, తెలంగాణ చరిత్ర, తెలంగాణ ఉద్యమం, పాలిటీ, ఎకానమీ, జాగ్రఫీ తదితర అంశాల్లో ఆదిలాబాద్, వరంగల్, హైదరాబాద్, నల్గొండ ప్రాంతాలకు చెందిన నిపుణులైన అధ్యాపకులతో శిక్షణ అందించినట్లు తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలను కూడా పంపిణీ చేశామన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలతో పాటు గత పరీక్షల్లో వచ్చిన ప్రశ్నలను రెండు, మూడు సార్లు పునశ్చరణ చేసుకోవాలని సూచించారు. సబ్జెక్టుల వారీగా ప్రాధాన్యత కేటాయించుకుని చదవాలని చెప్పారు.

ప్రిలిమినరీ, శారీరక పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు తదుపరి దశ శిక్షణను ఉచిత భోజనం, వసతి సదుపాయాలతో అందిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన అభ్యర్థులు మాట్లాడుతూ.. మధ్యతరగతి, నిరుపేద కుటుంబాలకు చెందిన తమకు జిల్లా పోలీసు శాఖ అందించిన ఉచిత శిక్షణ ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

శిక్షణ అందించిన అధ్యాపకులను ఎస్పీ శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. నాగరాజు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ డి. వెంకటి, శిక్షణ కేంద్రం సిబ్బంది, అధ్యాపకులు ప్రసాద్, వివేక్, ఫణీంద్ర, రమణగౌడ్, అల్లం సాయికృష్ణ, శంకర్, రమేష్, సమీర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంఘ సంస్కర్త ఆచార్య వినోబా భావే

వినోబా భావే (1895–1982) భారత దేశంలో ఆధ్యాత్మికత, సామాజిక, గ్రామీణ పునరుద్ధరణకు అపార కృషి చేసిన మహనీయుడు. ఆయన గాంధీయేతర కాలంలో కూడా గాంధీజీ ఆశయాలను జీవితమంతా పాటిస్తూ, సమాజ సుభిక్షత కోసం తన జీవితాన్ని అంకితమిచ్చారు. వినోబా భావే మహాత్మా గాంధీ శిష్యుడిగా, సార్వజన సౌభ్రాతృత్వం, శాంతి, సామాజిక సమానత్వం కోసం తన జీవితంలో ఎన్నో కార్యక్రమాలు చేశారు.

వినోబా భావే 1895 సెప్టెంబర్ 11న మహారాష్ట్ర లోని గగోడా గ్రామంలో జన్మించారు. చిన్నప్పటి నుంచే ఆయనలో ఆధ్యాత్మికత పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేది. ఆయన తల్లి రుక్మిణీదేవి తనకు ఆధ్యాత్మికత మరియు మతంపై ప్రేమను పెంచగా, తండ్రి నారహరి శాస్త్రి గణితం, శాస్త్రాల పట్ల ప్రేరణను అందించారు. ఆయన ముంబైలో విద్య సభ్యసించినప్పటికీ, గ్రంథాలపై, భక్తి మార్గంపై ఉన్న ఆసక్తి కారణంగా ఆయా రంగాల్లో అభ్యాసం కొనసాగించారు.

1916లో వినోబా మహాత్మా గాంధీని కలుసుకున్నారు. గాంధీజీ ఆత్మనిబద్ధత, సత్యం, అహింసా వంటి సిద్ధాంతాల పట్ల వినోబాను ప్రేరేపించారు. ఈ కలయికతో వినోబా తన జీవితాన్ని సార్వజన సేవకు అంకితం చేస్తూ గాంధీజీ ఆశయాలను స్వీకరించి నడిచారు. గాంధీజీ వినాయక నరహరి భావేను "వినోబా" అని నామకరణం చేశారు. గాంధీజీ మరణం తర్వాత వినోబా భావే భారత స్వాతంత్ర్యోద్యమంలో, ఆత్మ నిర్భర గ్రామాల రూప కల్పనలో మరింత చురుకుగా పాల్గొన్నారు.

1951లో వినోబా భావే ఆంధ్రప్రదేశ్ లోని పొచంపల్లి గ్రామంలో భూదాన్ ఉద్యమాన్ని ప్రారంభించారు. భూస్వాముల వద్ద ఉన్న భూమిలో కొంత భాగాన్ని పేదలకు దానం చేయాలని ప్రజలను కోరుతూ వినోబా భారత దేశమంతా యాత్ర చేశారు. ఇది సామాజిక న్యాయానికి, భూముల పునరాగమనం కోసం వినూత్న మార్గం అయింది. ఈ ఉద్యమం వల్ల దేశ వ్యాప్తంగా దాదాపు 40 లక్షల ఎకరాల భూమి పేదలకు లభించింది. భూదాన్ ఉద్యమం వినోబా భావేకు భారతీయ సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని కలిగించింది, కేవలం సామాజిక సమానత్వం మాత్రమే కాదు, సామాజిక

నవంబర్ 15...వినోబా భావే వర్ధంతి



బాధ్యత మరియు దాన ధర్మాన్ని ప్రోత్సహించే ఉద్యమంగా గుర్తింపు పొందింది.

వినోబా భావే సర్వోదయ ఉద్యమం ద్వారా సర్వజన సమానత్వాన్ని ప్రోత్సహించారు. "సర్వోదయం" అనగా సర్వ ప్రజల ఉజ్వలత అని అర్థం. ఈ ఉద్యమం ద్వారా ఆయన సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లారు.

ఆయన లక్ష్యం సర్వ సమాజం ఒకటిగా ముందుకు సాగాలని, సమాజంలోని ప్రతిఒక్కరికీ సమాన హక్కులు, అవకాశాలు ఉండాలని స్పష్టం చేశారు.

వినోబా భావే గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక, సామాజిక సుభిక్షత సాధించాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలను ప్రారంభించారు. అతని గ్రామస్వరాజ్య కల నేడు స్ఫూర్తిగా నిలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, మరియు స్వయం-పోషణకు ప్రాముఖ్యతనిస్తూ ఆయన అనేక కార్యక్రమాలను నిర్వహించారు.

వినోబా భావే అనేక గ్రంథాలను రచించారు, ఇందులో ప్రముఖమైనది "గీతా ప్రవచన్", ఇది భగవద్గీత పై ఉన్న ఆయన ప్రత్యేకమైన దృక్పథాన్ని వ్యక్తం చేస్తుంది.

భగవద్గీత పై ఆయనకు ప్రత్యేక అభిమానం ఉండేది, మరియు ఆయన దానిని ఆచరణలోకి తీసుకురావడం, జీవితంలో సత్యం, ధర్మం, అహింస వంటి విలువలను పాటించడం ఎంతో ముఖ్యమని నమ్మారు. ఈ రచనలలో వ్యక్తిత్వ పరిపూర్ణత, సామాజిక సవరణ వంటి అంశాలు ప్రతిఫలిస్తాయి.

వినోబా భావే చివరి రోజులను మధ్య భారత దేశంలోని పావ్నార్ లోని తన ఆశ్రమంలో గడిపారు 15 నవంబర్ 1982న అక్కడే తుది శ్వాస విడిచారు.

ఆయన మరణించినప్పటికీ ఆయన చూపించిన మార్గం భారతదేశానికి ఒక దీపంగా నిలిచింది. ఆయన ఆదర్శాలు, ముఖ్యంగా భూదాన్ ఉద్యమం, సర్వోదయ ఉద్యమం, గ్రామస్వరాజ్యం .. ఇవన్నీ భారతీయ సమాజంలో సతత మార్పులకు దారి చూపిస్తున్నాయి.

వినోబా భావే చూపించిన మార్గంలో నడుస్తూ, సమాజసేవ, సామాజిక సవరణ కోసం యత్నించే వారందరికీ ఆయన ఒక స్ఫూర్తి.



-రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

20 వార్డులో కొత్త పెన్షన్‌దారులకు చేయూత

-మంజూరు పత్రాలు అందజేసిన కౌన్సిలర్ కుమ్మరి శంకర్



రాజన్న సిరిసిల్ల,నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): అర్హులైన పేదలకు ఆసరాగా నిలుస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారుల్లో ఆనందాన్ని నింపుతున్నాయి. వేములవాడ పట్టణంలోని 20 వార్డులో కౌన్సిలర్ కుమ్మరి శంకర్ ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను కుమ్మరి శంకర్ అందజేశారు. తమకు పెన్షన్లు మంజూరు కృషి చేసిన కౌన్సిలర్ కుమ్మరి శంకర్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు,

భక్తులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు

-ట్రాన్స్‌జెండర్లతో పోలీసుల ప్రత్యేక సమావేశం



వేములవాడ, నవంబర్ 14: ఆలయాలకు వచ్చే భక్తులను ఇబ్బందులకు గురిచేస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో ట్రాన్స్‌జెండర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు ఇతర దేవాలయాలకు వచ్చే భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, శాపనార్థాలు పెట్టడం, బలవంతంగా డబ్బులు వసూలు చేయడం, శుభకార్యాల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడటం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఫిర్యాదులు అందితే చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురిచేసినా, అవమానించినా, హక్కులకు భంగం కలిగించినా ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్) చట్టం-2019 ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో పట్టణ సీఐ వీరప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు కేటీఆర్‌కు ఆహ్వానం.. ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు



రాజన్న సిరిసిల్ల,నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆహ్వానం అందింది. ఈ నెల 19 నుంచి 24 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు శనివారం హైదరాబాద్‌లో కేటీఆర్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఈ కార్యక్రమంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

టేకులపల్లి మండలం ఆరో మైలు వద్ద ఘోర ప్రమాదం

ఖమ్మం, నవంబర్ 14: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. టేకులపల్లి మండలంలోని ఆరో మైలు వద్ద లారీ, ద్విచక్రవాహనం ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడి, అక్కడికక్కడే మృతిచెందారు.

ప్రమాద తీవ్రతకు ఇద్దరూ ప్రాణాలు కోల్పోవడంతో ఘటనాస్థలంలో విషాదం నెలకొంది. ప్రమాదానికి సంబంధించిన సమాచారం తెలియడంతో స్థానికంగా కలకలం రేగింది. మృతుల వివరాలు, ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు అందాల్సి ఉన్నాయి.

అర్హులందరికీ పింఛన్లు అందేలా అసెంబ్లీలో గళమెత్తుతా!

ఇంకా ఎంతోమంది అర్హులకు పింఛన్లు అందాల్సి ఉంది
నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వులు పంపిణీ
బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్ నవంబర్ 14 : అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా ప్రభుత్వంపై అసెంబ్లీలో గళమెత్తుతానని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. నిర్మల్ నగరంలోని ఎఫ్ఎస్‌సీఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అప్పాల కావ్య, వైస్ చైర్మన్ గణేష్ చక్రవర్తితో కలిసి అర్హులైన లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులకు నూతన పింఛన్ల మంజూరుతో ఎంతో ఊరట లభించిందన్నారు. అయితే ఇంకా అనేకమంది అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందాల్సి ఉందని పేర్కొన్నారు. అర్హులందరికీ పింఛన్లు అందేలా అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని, వారి తరఫున గళమెత్తుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం : కలెక్టర్ చంద్రశేఖర్

నల్గొండ, నవంబర్ 14: పుస్తక పఠనంతోనే విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం 59వ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, చదువుల తల్లి సరస్వతి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుస్తకం మనిషికి నిత్య సహచరమని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించాలని సూచించారు. విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు గ్రంథాలయాలను వినియోగించుకుని తమ లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రంథాలయాలను డిజిటల్ గ్రంథాలయాలుగా అభివృద్ధి చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రంథాలయాలు అందిస్తున్న సేవలను పాఠకులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నల్లగొండ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయడం హర్షణీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.ఎ. హఫీజ్ ఖాన్ అన్నారు. టౌన్‌హాల్ ప్రాంగణంలో నూతన భవనం నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.

ఆటపాటలతో ఉజ్జ్వలంగా బాలల దినోత్సవ వేడుకలు

ఉజ్జ్వల హైస్కూల్‌లో ఉత్సాహంగా సంబరాలు..
- వివిధ పాత్రల్లో విద్యార్థుల సందడి



రాజన్న సిరిసిల్ల,నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): పట్టణంలోని ఉజ్జ్వల హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు నృత్యాలు, పాటలతో అలరించగా.. బాలల దినోత్సవ ప్రాముఖ్యతపై ప్రసంగించారు. సెల్ఫ్ గవర్నమెంట్ డే కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, వైద్యులు, పోలీసుల పాత్రలను విద్యార్థులు పోషించి ఆకట్టుకున్నారు. వివిధ ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ప్రతి విద్యార్థి భాగస్వామ్యంతో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య సాగాయి. బాలల పట్ల చాచా నెహ్రూకు ఉన్న ప్రేమాభిమానాలను గుర్తుచేసుకుంటూ చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు.

అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నెహ్రూ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం- డాక్టర్ వి. నరేందర్ రెడ్డి



కరీంనగర్, నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి) అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, జాతీయ బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వావిలాలపల్లి, మంకమ్మ తోట, కిసాన్‌నగర్, భగత్‌నగర్, విద్యానగర్‌లోని వివిధ అల్ఫోర్స్ పాఠశాలల్లో నిర్వహించిన వేడుకలకు విద్యానంస్థల అధినేత, వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో విజ్ఞాన, శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధికి నెహ్రూ బలమైన పునాదులు వేశారని కొనియాడారు. పిల్లలపై అమితమైన ప్రేమ చూపిన ఆయనను చిన్నారులు చాచా నెహ్రూ అని ఆప్యాయంగా పిలుచుకునేవారని గుర్తుచేశారు. నేటి బాలలే రేపటి పౌరులని, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, భయంలేని బాల్యం అందించినప్పుడే నెహ్రూ ఆశయాలకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నెహ్రూ వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిని కత్తితో పొడిచిన బాలుడు.. ఆ తర్వాత బిల్డింగ్ పైనుంచి కిందకు దూకి ఆత్మహత్య

న్యూఢిల్లీ, నవంబర్ 14:ఒక బాలుడు కత్తితో తల్లిపై దాడి చేసి ఆమెను తీవ్రంగా పొడిచాడు. ఆ తర్వాత ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఒక ప్రాంతంలోని బిల్డింగ్ పైనుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

ఈ రెండు సంఘటనలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అస్సాం రాజధాని గువాహటిలో ఇది జరిగింది. తూర్పు జ్యోతినగర్‌లోని హల్దీ మిల్ ప్రాంతంలో నివసించే బాలుడు 9వ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం తల్లి చంద్రాని కలితపై కత్తితో అతడు దాడి చేశాడు. ఆమెను తీవ్రంగా పొడిచాడు. ఆ తర్వాత ఇంటి నుంచి నుంచి బయటకు వెళ్లాడు.

కాగా, తల్లిపై కత్తితో దాడి చేసిన తర్వాత గువాహటిలోని ఏబీసీ ప్రాంతంలో ఉన్న ఒక భవనం వద్దకు ఆ బాలుడు చేరుకున్నాడు. ఆ బిల్డింగ్ పైనుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడిన ఆ బాలుడ్ని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు.

మరోవైపు బాలుడి కత్తి దాడిలో తీవ్రంగా గాయపడిన తల్లి చంద్రాని కలితను పొరుగువారు గౌహతి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆమె అక్కడ ఐసీయూలో చికిత్స పొందుతున్నది. ఆ మహిళ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు.

అయితే ఈ రెండు సంఘటనలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ బాలుడు తన తల్లిపై కత్తితో ఎందుకు దాడి చేశాడు. ఆ తర్వాత బిల్డింగ్ పైనుంచి దూకి ఎందుకు ఆత్మహత్యకు పాల్పడ్డాడు అన్నది దర్యాప్తు చేస్తున్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar,Hyderabad-500020. Telangana. 'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.